# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో

వరద బాధితులకు పాంచజన్య విరాళం రూ.2 లక్షలు


సంపుటి:01 సంచిక:10 శుక్రవారం అక్టోబర్ 25, 2024 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :10 వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




-కేంద్ర కేబినెట్ లో ఏపీకి వరాలు..
-అమరావతికి హైదరాబాద్, చెన్నై, కోల్ కతాతో కనెక్టివిటీ
-57 కిలోమీటర్ల మేర నూతన రైల్వే లైన్ నిర్మాణం
-కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల పొడవైన వంతెన నిర్మాణం
-రూ.2,245 కోట్ల వ్యయంతో అనుసంధాన ప్రాజెక్టు

# అమరావతి రైల్వే ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

2

కేంద్ర కేబినెట్ లో ఏపీకి వరాలు కురిపించారు.. ప్రదాని మోడీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన కేబినేట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.. ముఖ్యంగా అంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాజెక్ట్ లకు మోడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.. అమరావతి రైల్వే లైన్ ను మంజూరు చేసింది. విజయవాడ, గుంటూరు, తెనాలి మార్గాన్ని అనుసందానిస్తూ అమరావతి రైల్వే లైన్ ను నిర్మించనున్నారు.ఇక ఎర్రుపాలెం కృష్ణా నదిపై రైలు వంతెన నిర్మించేందుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.. మొత్తం 3.2 కిలోమీటర్ల రైల్వే వంతెన తో పాటు 57 కిలోమీటర్ల రైల్వే లైన నిర్మాణ కోసం రెండు వేల 245 కోట్లు ఖర్చు చేయనున్నారు.. ఈ రైల్వై లైన్ ఏర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు నిర్మించనున్నారు.ఈ రైల్వే లైన్‌తో దక్షిణ, మధ్య, ఉత్తర భారత్‌తో అనుసంధానం మరింత సులువు కానుంది. అమరావతి స్తూపం, ఉండవల్లి గుహలు, అమరలింగేశ్వరస్వామి ఆలయం, ధ్యానబుద్ధ ప్రాజెక్టుకు వెళ్లే వారికి సులువైన మార్గంగా అభివృద్ధి చేయనున్నారు. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను అనుసంధానిస్తూ ఈ రైల్వేలైన్ ఏర్పాటు కానుంది.



## రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు

-రూ.252.42 కోట్ల విలువైన రహదారి పనులకు ఆమోదం

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



## 2 వేల కోట్లతో పోలవరంలో నౌకాదళ ఆయుధగారం ప్రాజెక్ట్ ఏర్పాటుకు కేంద్రం సముఖం

### - ఎంపీ పుట్టా మహేష్ కుమార్


ప్రజాభూమి బుట్టాయగూడెం

జీలుగుమిల్లి మండలంలో ఆయుధ కర్మాగారం ఏర్పాటుప్రజాభూమి, జీలుగుమిల్లి పోలవరంలో రూ.2 వేల కోట్లతో నౌకాదళ ఆయుధగారం ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు కేంద్రం సుముఖంగా ఉందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. పోలవరం నియోజకవర్గం పరిధిలోని బుట్టాయిగూడెం ఏకలవ్య మోడ్రన్ రెసిడెన్షియల్ స్కూలును ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, టైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులుతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం సందర్శించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి పాఠశాలలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ మహేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ నేవీ ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుతం స్థల పరిశీలన జరుగుతుందని త్వరలోనే కార్యరూపం దాల్చుతుందని తెలిపారు. ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఈ ప్రాంత ప్రజలు సహకరించాలని ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, తద్వారా ఈ ప్రాంతం తో పాటు యువత అభివృద్ధి చెందడానికి దోహదం చేస్తుందని ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు.

మిగతా 2లో

## ఈ లైన్ తో అన్ని రాజధానులకు

# అమరావతితో అనుసంధానం



2

-అమరావతి కనెక్టివిటీ ప్రాజెక్టుకు కేంద్రం ఓకే
-57 కిలోమీటర్ల మేర నూతన రైల్వే లైన్
-రూ.2,245 కోట్ల వ్యయం కేటాయింపు
-ఈ ప్రాజెక్టు నాలుగేళ్లలో పూర్తవుతుందన్న సీఎం చంద్రబాబు
-కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మించాలని కేంద్రానికి విజ్ఞప్తి

''రాబోయే రెండున్నరేళ్లలో రూ.50వేల కోట్ల వరకు పనులు చేస్తామని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కేంద్ర కేబినెట్ అమరావతి రైల్వే లైన్ ఆమోదం తెలిపిన సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఏపీలో చేపట్టబోయే పలు ప్రాజెక్ట్ ల గురించి వివరించారు.ముఖ్యంగా ఏపీలో చేపట్టబోయే అన్ని ప్రాజెక్టులకు మరో మూడు నెలల్లోనే భూ సేకరణ పూర్తి చేయనున్నట్టు.. ఈ మేరకు అధికారులకు ఉత్వర్వులు కూడా జారీ చేసామని తెలిపారు. రూ.18వేల కోట్లతో చేపడుతున్న బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్ ప్రెస్ కారిడార్ లో కొన్ని సమస్యలున్నాయని తెలిపారు.

అయినప్పటికీ వాటిని అధిగమించి.. నిర్ణీత గడువు లోపు పనులను పూర్తి చేస్తామని ప్రకటించారు. 15 రోజుల్లో ఈ ప్రాజెక్ట్ కి పర్యావరణ అనుమతులు సాధిస్తామని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 636 కి.మీ.ల గ్రీన్ ఫీల్డ్ రోడ్లు చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే నిర్మిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.''

## రాష్ట్రానికి ఈ రైల్వే లైన్ ఎంతో అవసరం

### అమరావతి రైల్వే లైన్ కు కేంద్రం ఆమోదం.. హర్షం వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- మొత్తం 57 కిలోమీటర్ల మేర... రూ.2,245 కోట్ల వ్యయంతో అమరావతి అనుసంధాన రైల్వే ప్రాజెక్టుకు కేంద్రం పచ్చజెండా ఊపడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధి కోణంలోంచి చూస్తే అమరావతి రైల్వే లైన్ ఎంతో అవసరం అని అన్నారు. అమరావతి రైల్వే కనెక్టివిటీ లైన్ కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నాలుగేళ్ల సమయం పడుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల మేర బ్రిడ్జి కూడా నిర్మాణం జరుపుకుంటుందని, ఈ కొత్త రైల్వే లైన్ పూర్తయితే అమరావతికి దేశంలోని అన్ని ప్రధాన నగరాలతో కనెక్టివిటీ ఏర్పడుతుందని పవన్ కల్యాణ్ వివరించారు. ఇది ఏపీ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఊతమిస్తుందని పేర్కొన్నారు. మచిలీపట్నం-కృష్ణపట్నం-కాకినాడ పోర్టులను కూడా అనుసంధానం చేసేలా ఈ ప్రాజెక్టు తీసుకురావడం హర్షణీయమని అన్నారు.

## తల్లి, చెల్లిపైనే కేసు పెట్టి అథఃపాతాళ లోతుల్లోకి జారిపోయారు

### జగన్‌కు షర్మిల ఘాటు లేఖ





ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:- జగన్ ఇటీవల తనకు రాసిన లేఖకు కాంగ్రెస్ ఏపీ చీఫ్ వైఎస్ షర్మిల ఘాటుగా బదులిచ్చారు. ఆస్తుల పంపకం విషయంలో తనకు జరిగిన అన్యాయాన్ని అందులో ప్రస్తావించారు. తండ్రి ఆదేశాలను, అభిమతాన్ని గాలికి వదిలేశారని, మాట తప్పి, మడమ తిప్పారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నైతికంగా దిగజారిపోయినా, అథఃపాతాళపు లోతుల నుంచి పైకి వచ్చి, ఇప్పటికైనా మన తండ్రికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారని, మన మధ్య కుదిరిన ఒప్పందానికి కట్టుబడి ఉంటారని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. అయితే, మీరు ఎప్పటికీ ఇలాగే ఉండాలనుకుంటే మాత్రం తన హక్కుల్ని కాపాడుకునేందుకు చట్టపరంగా తనకున్న మార్గాలను ఎంచుకుంటానని స్పష్టం చేశారు.

మిగతా 2లో

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే గుర్లలో డయేరియా వ్యాప్తి



డయేరియాతో అస్వస్థులై విజయనగరం జిల్లా గుర్లలో చికిత్స పొందుతున్న వారితో పాటు, డయేరియాతో చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించిన వైయస్ జగన్

2

ప్రజాభూమి

## చెల్లెలిపై ప్రేమ ఉండడం వల్లే జగన్ ఆస్తులు రాసిచ్చారు: పేర్ని నాని

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైఎస్ కుటుంబ ఆస్తుల వ్యవహారంపై టీడీపీ నేతలు చేస్తున్న విమర్శల పట్ల వైసీపీ నేత పేర్ని నాని స్పందించారు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు రాష్ట్రంలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతుంటే టీడీపీకి ఏమాత్రం పట్టదని, కానీ పెద్ద భూకంపం వచ్చినట్టుగా, ఏపీ బద్దలైపోతుందన్నట్టుగా జగన్ కుటుంబ వ్యవహారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోనే మొదటిసారి... తల్లి, చెల్లిపై కేసులు పెట్టిన జగన్, మార్కెట్లోకి మరో సంచలనంతో వస్తున్న శాడిస్టు, ఇలాంటి కష్టం ఏ చెల్లికి రాకూడదు, సొంత తల్లిపై కేసులు పెట్టిన సైకో జగన్, చెల్లి షర్మిల రాజకీయ జీవితంపై జగన్ అసూయ అంటూ టీడీపీ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిందని తెలిపారు. ప్రజల్లో జగన్ స్థానాన్ని దెబ్బతీయాలని, రాజకీయంగా ఆయనను ఎదుర్కొనలేకపోతున్నాం కాబట్టి ఆయన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని పేర్ని నాని ఆరోపించారు.

## అమరావతి రైల్వే ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ అందించింది. అమరావతి రైల్వే లైన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం వివరాలు వెల్లడించారు.

అమరావతికి రూ.2,245 కోట్లతో 57 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్ నిర్మించనున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా సహా దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో రాజధాని అమరావతిని కలుపుతూ కొత్త రైల్వే ప్రాజెక్టు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు కొత్త లైన్ నిర్మించనున్నట్లు చెప్పారు. మధ్య, ఈశాన్య భారతాన్ని దక్షిణ భారతదేశానికి అనుసంధానాన్ని మరింత మెరుగుపరచేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నదిపై 3 కిలోమీటర్ల పొడవైన వంతెనను నిర్మించనున్నారు. ఈ రైల్వే లైన్‌తో అమరావతి స్తూపం, ఉండవల్లి గుహలు, అమరలింగేశ్వరస్వామి ఆలయం, ధ్యాన బుద్ధ ప్రాజెక్టుకు వెళ్లే వారికి సులువైన మార్గంగా అభివృద్ధి చేయనున్నారు. మచిలీ పట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను అనుసంధానిస్తూ ఈ రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. ఈ రైల్వే లైన్ నిర్మాణం ద్వారా 19 లక్షల పని దినాల కల్పన జరుగుతుందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అలాగే, 25 లక్షల చెట్లు నాటుతూ కాలుష్య నివారణకు కూడా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు.

**'రూ.6,789 కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం'**

తెలంగాణలోని ఖమ్మం జిల్లా, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, గుంటూరు జిల్లాల్లో కొత్త రైల్వే లైన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు. మొత్తం రూ.6,789 కోట్ల రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఏపీ, తెలంగాణ, బీహార్ రాష్ట్రాల్లోని 8 జిల్లాలను కవర్ చేసేలా 2 కీలక రైల్వే ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేసినట్లు పేర్కొన్నారు.

అమరావతి అనుసంధానానికి 57 కి.మీ, బీహార్‌లో 256 కి.మీ రెండు ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. 'కొత్త లైన్ ప్రతిపాదన ఏపీ ప్రతిపాదిత రాజధాని అమరావతికి ప్రత్యక్ష కనెక్టివిటీని అందిస్తుంది. పరిశ్రమలు నెలకొల్పడానికి, ప్రజల రవాణాకు మెరుగైన వ్యవస్థలా ఉపయోగపడుతుంది. బహుళ ట్రాకింగ్ ప్రతిపాదన కార్యకలాపాలను సులభతరం చేయడం సహా రద్దీని తగ్గిస్తుంది.' అని పేర్కొన్నారు.అలాగే, అంతరిక్ష రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు IN-SPACe ఆధ్వర్యంలో రూ.1,000 కోట్ల వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ఫండ్ దాదాపు 40 స్టార్టప్‌లకు తోడ్పాటు అందించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. అంతర్జాతీయంగా పోటీ తత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ప్రోత్సహం కల్పించేలా ఈ నిధి ఉపయోగపడుతుంది.

## రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ఏపీకి మరో గుడ్ న్యూస్ అందించింది. రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి నితన్ గడ్కరీ ట్విట్టర్ వేదికగా గురువారం కీలక ప్రకటన చేశారు. రూ.252.42 కోట్ల విలువైన రహదారి పనులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఇందులో రణస్థలం నుంచి శ్రీకాకుళం వరకూ ఆరులైన్ల ఎలివేటెడ్ కారిడార్ అభివృద్ధి, ఆధునికీకరణ గురించి కూడా ఉంది. ఈ ప్రాజెక్టు వల్ల పలు చోట్ల ట్రాఫిక్ సమస్యలు తీరడం సహా రహదారి భద్రత పెరుగుతుందని గడ్కరీ తెలిపారు. అలాగే, ఆర్థిక, సామాజిక అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఈ ప్రాజెక్టుతో చాలా మందికి ఉపాధి కూడా లభిస్తుందని.. తద్వారా ఈ ప్రాంతానికి చెందిన వారి జీవితాలు సైతం మెరుగుపడతాయని పేర్కొన్నారు.రూ.43,500 కోట్లతో 4 గ్రీన్ ఫీల్డ్ రహదారుల నిర్మాణం జరగనుందని, 6 ప్రాజెక్టులు బిడ్డింగ్ దశలో ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

15 ప్రాజెక్టులు నిలిచిపోయాయని, 75 ప్రాజెక్టులకు భూ సేకరణ సమస్యలు, 23 ప్రాజెక్టులకు అటవీ అనుమతలు సమస్యలు ఉన్నాయని చెప్పారు. మొత్తం 95 ప్రాజెక్టులకు వివిధ సమస్యలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో చేపట్టబోయే ప్రాజెక్టులన్నింటికీ 3 నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 'బెంగుళూరు - కడప - విజయవాడ ఎక్స్‌ప్రెస్ వేకు సమస్యలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టుకు 15 రోజుల్లో పర్యావరణ అనుమతులు సాధించాలి. రెండున్నరేళ్లలో రూ.50 వేల కోట్లతో పనులు పూర్తి చేయాల్సి ఉంది. హైదరాబాద్ నుంచి మచిలీపట్నానికి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్‌వే నిర్మాణం జరగనుంది. ఎకో గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా ఏపీ మారనుంది. ఆక్వా, హార్టికల్చర్ ఎగుమతులకు అవకాశాలు ఉన్నాయి.' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## తల్లి, చెల్లిపైనే కేసు పెట్టి అథఃపాతాళ లోతుల్లోకి జారిపోయారు

మొదటిపేజీ తరువాయి

'ప్రియమైన జగన్ అన్నా' అంటూ మొదలైన ఆ లేఖమీరు ఇటీవల రాసిన లేఖపై తీవ్ర అభ్యంతరం తెలియజేస్తున్నా. నాన్న రాజశేఖరరెడ్డి తన జీవితకాలంలో సంపాదించిన ఆస్తులన్నీ నలుగురు మనవలు, మనవరాళ్లకు సమానంగా చెందాలని ఆదేశించిన విషయం మీకు గుర్తు చేస్తున్నాను. అప్పట్లో ఆ ఆదేశాలను మీరు అంగీకరించారు. ఆయన మరణించాక మాత్రం మాట తప్పి హామీని గంగలో కలిపారు. భారతి సిమెంట్స్, సాక్షి పత్రికలతోపాటు తన జీవితకాలంలో సంపాదించిన ఆస్తులన్నీ తన నలుగురు మనవలు, మనవరాళ్లకు సమానంగా చెందాలని మన తండ్రి నిర్ద్వంద్వంగా ఆదేశించారు. ఇప్పటి వరకు మన మధ్య జరిగిన చర్చలు, సంప్రదింపులు, ఒప్పందాలకు తల్లి విజయమ్మే సాక్షి. భారతి సిమెంట్స్, సాక్షిలో మెజార్టీ వాటాలు మీరే ఉంచుకోవడం ద్వారా తండ్రి ఆదేశాలను పాక్షికంగా నెరవేర్చేలానే ఉన్నాయి. మీరు బలవంతులు కావడం వల్ల అరకొర ఆస్తుల్ని తీసుకుని వివాదాన్ని పరిష్కరించేందుకు అంగీకరించాను. తోడబుట్టిన అన్నయ్యతో వివాదం ఇష్టం లేక ఆస్తిలో సమానవాటా పొందేందుకు నాకున్న హక్కును వదులుకునేందుకు అంగీకరించాను. ఆగస్టు 31, 2019లో కుదిరిన ఒప్పందాన్ని అమలు చేసేందుకు కూడా మీకు మనసు రావడం లేదు. సొంత చెల్లెలు, పిల్లలకు చెందాల్సిన ఆస్తుల్ని వారికి దక్కకుండా చేసేందుకు కంకణం కట్టుకున్నారు. దానికోసం సొంత తల్లిపైనే కేటు పెట్టే స్థాయికి దిగజారారు. మీరు రాసిన లేఖ చట్ట ప్రకారం ఒప్పందానికి విరుద్ధంగా ఉంది. ఆ లేఖ రాయడం వెనకున్న దురుద్దేశం నన్ను బాధించింది. నాన్న ఎప్పుడూ కలలో కూడా ఊహించని పని చేశారు మీరు. ఆయన ఎంతో ప్రేమగా చూసుకున్న భార్య, కుమార్తెపై కేసులు పెట్టారు. నా రాజకీయ జీవితం నా ఇష్టం. నా వృత్తిపరమైన వ్యవహారశైలి ఎలా ఉండాలో చెప్పే అధికారం మీకు లేదు. బహిరంగ వేదికలపై మీకు, ఎంపీ అవినాశ్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడకూడదన్న నిబంధనపై నన్ను సంతకం చేయమని కోరడం అసంబద్ధం. ఎంవోయూలో నా వాటాగా పేర్కొన్న సరస్వతి పవర్‌లోని షేర్లు మొత్తం ఒప్పందంపై సంతకం చేసిన వెంటనే నాకు బదలాయిస్తానని హామీ ఇచ్చారు. ఒప్పందం జరిగి సంవత్సరాలు గడిచినా ఆ హామీ నెరవేరలేదు. ఆ షేర్లను వదులుకోవడానికి అంగీకరించిన తర్వాత ఇప్పుడు మీరు అనవసర వివాదాలు లేవనెత్తుతూ కుటుంబాన్ని రచ్చకీడ్చడం పద్ధతి కాదు'' అని షర్మిల ఆ లేఖలో పేర్కొన్నారు.

## ఈ లైన్ తో అన్ని రాజధానులకు అమరావతితో అనుసంధానం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఏపీ రాజధాని అమరావతికి మళ్లీ మహర్దశ పట్టింది. తాజాగా, అమరావతి రైల్వేలైన్ కు కేంద్ర క్యాబినెట్ నేడు ఆమోదం తెలిపింది.

ఈ కనెక్టివిటీ ప్రాజెక్టులో భాగంగా 57 కిలోమీటర్ల నూతన రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. దీనికోసం రూ.2,245 కోట్ల నిధులు కేటాయించనున్నారు. ఈ నేపథ్యంలో, ఏపీ సీఎం చంద్రబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అమరావతి రైల్వే లైన్ ప్రాజెక్టు ఆమోదించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వెల్లడించారు. గుంటూరు, విజయవాడ నగరాలను కవర్ చేసేలా రాజధాని పక్కగా ఈ రైల్వే లైన్ వెళుతుందని వివరించారు.

దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానులకు ఈ రైల్వే లైన్ ద్వారా అమరావతితో అనుసంధానం ఏర్పడుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. వేల కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన అమరావతి రైల్వే ప్రాజెక్టు నాలుగేళ్లలో పూర్తవుతుందని చెప్పారు. ఈ ప్రాజెక్టు లో భాగంగా రైల్వే లైను కృష్ణా నదిపై వెళుతుందని, ఇది ఎంతో రమణీయంగా ఉంటుందని చంద్రబాబు అభివర్ణించారు. ఈ సందర్భంగా కృష్ణా నదిపై కట్టే రైల్వే వంతెనను ఐకానిక్ బ్రిడ్జిగా నిర్మించాలని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కోరుతున్నామని తెలిపారు.

ఏపీ రాజధాని అమరావతి నగరం దేశంలోనే అత్యుత్తమ నగరాల్లో ఒకటవుతుందని, ఈ నగరం నిర్మాణానికి కేంద్రం అనేక మార్గాల్లో సాయం చేస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు.

ఈ సందర్భం గా కేంద్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వెల్లడించారు.చాలా తక్కువ సమయంలోనే అమరావతి అంశాన్ని ప్రధాని మోదీ క్యాబినెట్ ముందుకు తీసుకెళ్లారని, అంతేకాకుండా, క్యాబినెట్ ఆమోదం కూడా లభించిందని అన్నారు.

## 2 వేల కోట్లతో పోలవరంలో నౌకాదళ ఆయుధగారం ప్రాజెక్ట్



మొదటిపేజీ తరువాయి

తాను ఎంపీగా గెలిచిన తర్వాత రైతులు, యువత, మహిళలు, ఈ మూడు అంశాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. పామాయిల్ రైతులకు ఇప్పటికే రూ.17 వేలు గిట్టుబాటు ధర కల్పించామని, కోకో, ఆక్వా రైతులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ఇటీవల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడిని కలిసి వినతి పత్రాలు అందజేసినట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. అలాగే ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో జాతీయ రహదాలకు సంబంధించిన నాలుగు సమస్యలు పరిష్కరించాలని నేషనల్ హైవే ఆఫ్ అథారిటీ చైర్మన్ కు ఇటీవల కలిసి విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించారని ఎంపీ వెల్లడించారు. తాను ఎంపీగా బాధ్యతలు చేపట్టిన నాలుగు నెలల కాలంలో ప్రజలు హర్షించేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలోని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించడానికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు.నా పేరు చెప్పి అవినీతి, అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు - ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హెచ్చరిక ఏలూరు పార్లమెంట్ పరిధిలో తన పేరు చెప్పి కొందరు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని అలాంటి వారి విషయంలో ఉపేక్షించేది లేదని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హెచ్చరించారు. ఇసుక తదితర విషయాల్లో కొందరు తన పేరు చెప్పి అక్రమాలకు పాల్పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. అలాంటి విషయాల్లో తనకు ఎలాంటి సంబంధం లేదని, అలాంటి వారి గురించి తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు అవసరమైతే జిల్లా ఎస్పీకి సమాచారం అందించాలని సూచించారు. పోలవరం నియోజకవర్గంలో మరొక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి మంజూరుకు కృషి చేస్తానని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

## ఎన్ విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ తో మంత్రి నారా లోకేశ్ భేటీ

ముంబయి:ప్రపంచ ప్రఖ్యాత ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కంప్యూటింగ్ సంస్థ ఎన్ విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ తో ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు ముంబయిలో భేటీ అయ్యారు. ఏపీ పాలనావ్యవహారాల్లో వేగవంతమైన, మెరుగైన సేవలకు ఏఐ టెక్నాలజీని వినియోగించాలన్నది తమ అభిమతం అని లోకేశ్ పేర్కొన్నారు. అమరావతిలో ఏర్పాటు చేయబో యే ఏఐ యూనివర్సిటీకి సలహాలు, సూచనలు ఇచ్చి సహకరించాల్సిందిగా జెన్సన్ హువాంగ్ ను మంత్రి లోకేశ్ కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన హువాంగ్ రాబోయే రోజుల్లో ఏఐ టెక్నాలజీ ద్వారా అంతర్జాతీయంగా ఎటువంటి విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోబోతున్నాయో వివరించారు. కాగా, స్పీచ్ రికాగ్నిషన్, మెడికల్ ఇమేజింగ్, సప్లయ్ చైన్ మేనేజ్ మెంట్ సంస్థల్లో ఏఐ వినియోగానికి అవసరమైన కంప్యూటింగ్ పవర్ టూల్స్, అల్గారిథమ్ లను ఎన్ విడియా అందిస్తోంది. ఇటీవల బ్లూమ్ బర్గ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్ విడియా 3.5 ట్రిలియన్ల మార్కెట్ విలువ కలిగి ఉండగా, కంపెనీ సహ వ్యవస్థాపకుడు, సీఈవో అయిన జెన్సన్ హువాంగ్ ప్రపంచంలో 11వ అత్యంత సంపన్న వ్యక్తిగా ఉన్నారు.




## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే గుర్లలో డయేరియా వ్యాప్తి

ప్రజాభూమిప్రతినిధి,
విజయనగరం జిల్లా:

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే గుర్లలో డయేరియా వ్యాప్తి చెందిందని, 5 నెలలుగా కనీసం నీటి క్లోరినేషన్ కూడా లేదని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. ఈరోజు గుర్ల గ్రామం, మండలంలో ప్రత్యేక పరిస్థితులు చూసి, గమనిస్తే, చాలా ఆశ్చర్యం కలిగించే విషయాలు కళ్లెదుటే కనిపిస్తాయి. మా ప్రభుత్వ హయాంలో గ్రామ స్వరాజ్యం తీసుకొస్తే, ఆ గ్రామ స్వరాజ్యం ద్వారా గ్రామాలన్నీ సస్యశ్యామలంగా ఉంటే, ఈరోజు పరిస్థితి ఏమిటన్నది గమనించండి. డయేరియాతో అస్వస్థులై విజయనగరం జిల్లా గుర్లలో చికిత్స పొందుతున్న వారితో పాటు, డయేరియాతో చనిపోయిన వారి కుటుంబాలను మాజీ సీఎం, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ ప రామ ర్శించారు. నాడు వైయస్ఆర్‌సీపీ హయాంలో గ్రామాలు చూస్తే.. ప్రతి గ్రామంలో సచివాలయాలు కనిపించేవి. అక్కడే వివిధ శాఖల వారు పని చేస్తూ కనిపించే ఉద్యోగులు ఉండేవారు. బడి పిల్లలు చక్కగా నవ్వుతూ కనిపించేవారు. మన గ్రామంలో డిజిటల్ లైబ్రరీలు కనిపించేవి. సచివాలయాల్లో పంచాయతీరాజ్ శాఖలో పని చేసే వాళ్లు కనిపించే వాళ్లు. అక్కడే విద్యా శాఖ చూసే వాళ్లు కూడా కనిపించేవారు.గుర్ల మండలం, గ్రామంలో జరిగింది ప్రజలంతా గమనించమని కోరుతున్నాను. రాష్ట్రంలో పరిస్థితి గమనించమని కోరుతున్నాను. గ్రామంలో నాలుగు అడుగులు వేస్తే, విలేజ్ క్లినిక్స్ కనిపించేవి. అక్కడే రోజంతా, వారంలో ఏడు రోజుల పాటు, అక్కడే నివాసం ఉండే సీహెచ్‌ఓలు కనిపించేవారు, వారికి అనుసంధానంగా ఏఎన్ఎంలు, వారికి రిపోర్ట్ చేస్తూ ఆశా వర్కర్లు కనిపించేవారు. విలేజ్ క్లినిక్స్‌తో పాటు, ఒక పటిష్టమైన వ్యవస్థ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ నడిచేది. పీహెచ్‌సీలు, విలేజ్ క్లినిక్స్‌ను అనుసంధానం చేసి, పీహెచ్‌సీల్లో డాక్టర్ల సంఖ్యను పెంచి, ప్రతి గ్రామానికి 15 రోజులకు డాక్టర్లు వచ్చే వ్యవస్థ.అదే గ్రామంలో నాడు–నేడుతో బాగుపడిన స్కూళ్లు. రైతన్నలను చేయి పట్టించుకుని నడిపించే వ్యవస్థ రైతు భరోసా కేంద్రాలు కనిపించేవి.చక్కగా ఈ–క్రాపింగ్ జరిగేది. రైతులకు ఉచిత పంటల బీమా అందేది. రైతులకు సకాలంలో పెట్టుబడి సహాయం అందేది. ఈరోజు గ్రామ స్వరాజ్యం ఎలా తయారైంది అని చెప్పడానికి గుర్ల గ్రామం ఒక ఉదాహరణ.జగన్ అనే వ్యక్తి ట్వీట్ చేస్తే తప్ప..:

ఇక్కడ డయేరియాతో ఒకరు కాదు, ఇద్దరు కాదు. ఏకంగా 14 మంది చనిపోయిన పరిస్థితి. నీరు బాగాలేక, డయేరియా వచ్చి చనిపోయారు. ఇదే గ్రామానికి సంబంధించి, వైయస్ జగన్ అనే వ్యక్తి అక్టోబరు 19న ట్వీట్ చేస్తే తప్ప, ఇక్కడ 14 మంది చనిపోయారని చెప్పని పరిస్థితి.

ఇదే గ్రామంలో సెప్టెంబరు 20వ తారీఖున, అంటే 35 రోజుల కిందట, ఇదే మండలంలోని పెనుబర్తిలో ఒక వ్యక్తి చనిపోయాడు. తొలి డయేరియా కేసు నమోదైంది.

అయినా ఎవరూ పట్టించుకోని పరిస్థితి. ఎవరూ స్పందించని పరిస్థితి. అక్టోబరు 12 వచ్చేసరికి డయేరియా మరింత విజృంభించింది. గుర్ల, కోట గుండ్రేడు, గోషాడ, నగలవలస గ్రామంలో డయేరియా ఉధృతంగా ప్రబలింది. డయేరియా వల్ల ఏకంగా 14 మంది చనిపోయారు. అక్టోబరు 19న జగన్ ట్వీట్ చేస్తే తప్ప, ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఆ తర్వాత ప్రభుత్వం కదిలిందా? అంటే అదీ లేదు.కలెక్టర్ అం టాడు, ఇక్కడ కేవలం ఒకరే చనిపోయాడని. అలా దీన్ని తక్కువ చేసి చూపే ప్రయత్నం చేశారు. మంత్రులు, అధికారులు ఆ ప్రయత్నం చేశారు. ఎవరూ డయేరియాతో చనిపోలేదని చెప్పే కార్యక్రమం చేశారు. తీరా చూస్తే, అక్టోబరు 24 వచ్చేసరికి చూస్తే, 14 మంది చనిపోయారని తేలింది. ఇష్యూ పెద్దది కావడంతో, సీఎం చంద్రబాబు కూడా ఒప్పుకోక తప్పలేదు. ఇక్కడ డయేరియాతో 8 మంది చనిపోయారని చెప్పారు. ఇక్కడికి వచ్చిన డిప్యూటీ సీఎం 10 మంది చనిపోయారని చెప్పారు.తీరా, ఇక్కడికి వచ్చిన తర్వాత ప్రజలకు కనీసం క్షమాపణ చెప్పి, జరిగిన తప్పును సరిదిద్దడం లేదు. ఇక్కడ జరిగిన తప్పు గమనిస్తే.. పక్కనే చంపానది ఉంది. దాంట్లో నీళ్లు దారుణ పరిస్థితిలో ఉన్నాయి. చంపానది మీద ఈ మండలానికి సంబంధించి సమగ్ర సురక్షిత మంచినీటి సరఫరా (సీపీడబ్ల్యూఎస్) పథకం. చంద్రబాబు వచ్చిన తర్వాత, ఈ 5 నెలల్లో కనీసం మెయింటెనన్స్ రెన్యూవల్ కూడా చేయలేదు. దాని ఫిల్టర్లు మార్చారా? లేదా? కనీసం క్లోరినేషన్ జరిగిందా? అన్న కనీసం ఆలోచన కూడా చేయలేదు.శానిటేషన్ లేదు. గ్రామంలో సచివాలయం ఉంది. వారి సహాయ, సహకారంతో గ్రామంలో శానిటేషన్ చేయాలన్న ఆలోచన కూడా చేయలేదు.

ఈ మండలానికి సంబంధించి 345 మంది ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేరగా, ప్రైవేటు ఆస్పత్రుల్లో అంత కంటే ఎక్కువగా దాదాపు 450 మంది చికిత్స పొందుతున్నారు. ఇప్పటికీ విజయనగరం జిల్లాలో గరివిడి, గజపతినగరం, దత్తిరాజేరు మండలాల్లో డయేరియా కేసులు నమోదవుతున్నాయి. ఇంకా 62 మంది చికిత్స పొందుతున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి గురించి చెప్పాల్సిన అవసరమే లేదని అన్నారు.

అక్టోబర్,



ప్రజాభూమి

ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా

## బాణసంచా దుకాణములకు దరఖాస్తులు ఆహ్వానం

### - విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



దీపావళి సందర్భంగా నగరంలో బాణ సంచల దుకాణాలు ఏర్పాటు చేసేందుకు లైసెన్స్ కలిగిన వ్యాపారుల నుండి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈనెల 29వ తేదీ నుండి 31వ తేదీ వరకు మూడు రోజులు దీపావళి పండుగ సందర్భంగా లేబర్ కాలరీలో స్టేడియం కొరకు కేటాయించిన స్థలము నందు మరియు మాకినేని బసవ పున్నయ్య మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం, సింగ్ నగర్ నందు గల స్థలములలో బానసంచ విక్రయ స్టాల్స్ ఏర్పాటు చేసుకొనుటకు విక్రయ దారులు దరఖాస్తు చేసుకోగలరని అన్నారు. బాణసంచా విక్రయ స్టాల్స్ ఏర్పాటు చేసుకొనుటకు ఈనెల 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆఫీస్ పని చేయు దినములలో దరఖాస్తులు పొంది, దాఖలుచేసుకోగలరని అన్నారు. అక్టోబర్ 28, 2024న మధ్యా హ్నం 3 గంటలకు దరఖాస్తుల సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా స్టాల్స్ కేటాయించబడినని తెలిపారు.

## డల్లాస్ లో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డకు ఘన స్వాగతం

ప్రజాభూమి,గన్నవరం



రెండు వారాల పర్యటన నిమిత్తం అమెరికా వెళ్ళిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు అమెరికాలోని డల్లాస్ లో ఘన స్వాగతం లభించింది. మంగళ వారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయం నుంచి అమెరికా బయలుదేరి వెళ్లిన ఆయన 17గంటల ప్రయాణం అనంతరం అమెరికాలోని డల్లాస్ ఫోర్త్ వర్త్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. 17 నెలల సుదీర్ఘ విరామం అనంతరం, ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించి తొలిసారి అమెరికా చేరుకున్న ఆయనకు ఎన్నారై టిడిపి నాయకులు, కార్యకర్తలు, తానా ప్రతినిధులు, యార్లగడ్డ అభిమానులు, ఎన్ఆర్ఐ తెలుగుయువత(డల్లాస్)నాయకులు పూలమాలలతో, పుష్ప గుచ్చాలు అందించి వెంకట్రావుకు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికేందుకు వచ్చిన నాయకులు కార్యకర్తలను ప్రతి ఒక్కర్ని ఆప్యాయంగా పలకరిస్తూ ధన్యవాదాలు తెలిపిన అయన వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత ఎన్నికల్లో తన విజయం కోసం కృషి చేసిన టీడీపీ ఎన్ఆర్ఐ నాయకులు, కార్యకర్తల కు ఈ సందర్బంగా యార్లగడ్డ కృతజ్ఞతలు తెలిపారు.

## అత్యంత కచ్చితత్వంతో జాతీయ పశు గణన

### - ఈ నెల 25వ తేదీన ప్రారంభంకానున్న సర్వే - జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఈ నెల 25వ తేదీ శుక్రవారం నుంచి 21వ జాతీయ పశు గణన ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని.. అత్యంత కచ్చితత్వంతో గణాంకాల నమోదుకు అధికారులు, సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధిమీనా తెలిపారు.గురువారం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా.. విజయవాడలోని జేసీ క్యాంపు కార్యాలయంలో పశు గణన వాల్‌పోస్టర్లు, నియమావళి పుస్తకాలను ఆవిష్కరించడంతో పాటు గణనకర్తలకు ట్రావెలింగ్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ నాలుగు నెలల పాటు పశుగణన నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం 241 మంది పశు గణనకర్తలు, 47 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గణనకర్తను కేటాయించామని, 20 మండలాలు, పట్టణ ప్రాంతాల్లో పశు గణన జరుగుతుందన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలోని 7,02,900 కుటుంబాలను సర్వేచేసి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు ఇలా 16 రకాల పశువులు, జీవాల సంఖ్యను లెక్కించి, యాప్‌లో నమోదు చేయనున్నట్లు వివరించారు. పశు గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధినిరోధక టీకాలు, నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవుతాయని ఈ నేపథ్యంలో పాడిరైతులు గణనకర్తలకు కచ్చితమైన వివరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన జంక్షన్ లలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు ఆదేశాలు

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో ట్రాఫిక్ పోలీస్ అధికారులతో ట్రాఫిక్ సంబంధించిన అంశాలపై సమావేశం నిర్వహించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రధాన జంక్షన్ల వద్ద, ట్రాఫిక్ నియంత్రణకు మరియు ఇతర ట్రాఫిక్ సమస్యలను పోలీస్ అధికారులు కమిషనర్ కి వివరించగా, విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని, ట్రాఫిక్ నియంత్రణకు, ప్రజల శ్రేయస్సు కొరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఎటువంటి అంశాలు ఉన్న దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ అన్నారు. ట్రాఫిక్ పోలీస్ వారు వివరించిన సమస్యను విజయవాడ నగర పాలక సంస్థ అధికారులు పరిశీలించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్నకుమార్, పోలీసు ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, బాల మురళీకృష్ణ, రమేష్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరింటెంటింగ్ ఇంజనీర్స్ పి సత్యనారాయణ, పి సత్యకుమారి,పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులకు ఘన స్వాగతం

ప్రజాభూమి, బుట్టాయగూడెం.

ఎన్నికల ప్రచారం అనంతరం మొదటిసారిగా మండలానికి వచ్చిన ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ కుమార్ కు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు, రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులకు ఘన స్వాగతం లభించింది. మండలంలోని విప్పలపాడు ఏకలవ్య పాఠశాలను గురువారం ఎంపీ మహేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులుకు బుట్టాయిగూడెంలో ఘన స్వాగతం లభించింది. మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు నల్లూరి కృష్ణమోహన్, తెలుగుదేశం మహిళ నాయకురాలు నల్లూరి బబిత, మండల తెలుగుదేశం బిసి సీనియర్ నేత మాటూరి ముసలయ్య, తదితర పలువురు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు ఎంపీ మహేష్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే బాలరాజు, ట్రై కార్ చైర్మన్ శ్రీనివాసులుకు పూలజల్లులు , మంగళ హారతులతో స్వాగతం పలికి పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు.





## అర్హులైన ప్రతిఒక్కరినీ అటల్ పెన్షన్ యోజనలో చేర్చండి

### - పథకం అమల్లో రాష్ట్రంలో బ్యాంకుల పనితీరు భేష్
### - పీఎఫ్ఆర్‌డీఏ చీఫ్ జనరల్ మేనేజర్ ప్రవేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

అర్హులైన ప్రతిఒక్కరూ అటల్ పెన్షన్ యోజన పథకంలో చేరేలా బ్యాంకులు కృషిచేయాలని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్‌డీఏ) చీఫ్ జనరల్ మేనేజర్ ప్రవేష్ కుమార్ అన్నారు.గురువారం పీఎఫ్ఆర్‌డీఏ–న్యూఢిల్లీ భాగస్వామ్యంతో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి అటల్ పెన్షన్ యోజనపై విజయవాడ, అజిత్‌సింగ్ నగర్, ఆహ్వాన్ కన్వెన్షన్‌లో అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పీఎఫ్ఆర్‌డీఏ సీజీఎం ప్రవేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అటల్ పెన్షన్ యోజన అమల్లో రాష్ట్రంలోని బ్యాంకులు మెరుగైన పనితీరును కనబరుస్తున్నాయని, గతేడాది దాదాపు 5.61 లక్షల మందిని పథకం కింద నమోదు చేయడం జరిగిందని.. ఇదేవిధమైన




పనితీరును మున్ముందుకూడా కనబరచాలని సూచించారు. ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ సీవీఎన్ భాస్కరరావు మాట్లాడుతూ 18–40 సంవత్సరాల మధ్య ఉన్నవారు పథకంలో చేరొచ్చని, ఇందులో చేరినవారు 60 ఏళ్ల తర్వాత వారి పెట్టుబడులకు అనుగుణంగా కనీసం వెయ్యి నుంచి 5 వేలు పెన్షన్ అందుకోవచ్చని, చాలా తక్కువ ప్రీమియంతోనే ఈ సౌకర్యం లభిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు దేశంలో దాదాపు ఏడుకోట్ల మంది పథకంలో చేరారని, అదే విధంగా రాష్ట్రంలో 31 లక్షల మంది చేరినట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ పథకం కింద చేర్చేందుకు కృషిచేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ విషయంలో బ్యాంకు మిత్రాలు కీలకంగా వ్యవహరించాలన్నారు. క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి భాగస్వామ్య పక్షాలతో చర్చించిన అనంతరం, పథకం అమలుకు సంబంధించి మంచి పనితీరు కనబరిచిన బ్యాంకులు, బ్రాంచ్ మేనేజర్లు, ఎల్‌డీఎంలు, బిజినెస్ కరస్పాం డెంట్లు తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎల్‌బీసీ కోఆర్డినేటర్లు ఈ.రాజుబాబు, శ్రీనివాస్ దాస్యం, ఎన్‌టీఆర్ జిల్లా ఎల్‌డీఎం కె.ప్రియాంక, నాబార్డు డీజీఎం, బ్యాంకుల రాష్ట్రస్థాయి కంట్రోలర్లు, ఎల్‌డీఎంలు, బ్రాంచ్ మేనేజర్లు, బ్యాంకు మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ కాలిగోటికి కూడా జగన్ రెడ్డి సరిపోడు



### లోకేష్ పై జగన్ అవాకులు చవాకులు పేలడం సిగ్గుచేటు
### జగన్ రెడ్డి లా&ఆర్డర్ గురించి మాట్లాడటం హాస్యాస్పదం
### ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ ల పాలనలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
### రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరితరం కాదు: మంత్రి మండిపల్లి

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:

జగన్ రెడ్డి.. లోకేష్ బాబు కాలి గోటికి కూడా సరిపోడని.. జగన్ లో ఉన్న అహాకారం.. నీచ లక్షణాల్లో ఒక్కటి కూడా లోకేష్ లో లేవని.. మంత్రిగా లోకేష్ బాబు నిరంతరం రాష్ట్రాభివృద్ధికోసం, ప్రజల శ్రేయస్సుకోసం పనిచేస్తున్నారని.. మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. వారానికో పదిరోజులకో బెంగళూరునుండి వచ్చి కార్యకర్తలను రెచ్చగొట్టి అవాకులు చవాకులు పేలిపోవడం కంటే సిగ్గుమాలిన చర్య లేదని.. దమ్ముంటే చేసిన అసంబద్ధ ఆరోపణల్లో ఒక్కటైనా నిరూపించాలని జగన్ రెడ్డికి మండిపల్లి సవాల్ విసిరారు.

మండిపల్లి మాట్లాడుతూ..ప్రజల ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా 100 రోజులు పూర్తి చేసుకుంది. సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధితో ముందుకు వెళ్తుంది. గ్రామ సీమల్లో వెలుగులు నింపేందుకు పల్లె పండుగ చేపట్టాం. గ్రామాల్లో సీసీరోడ్లు,వీధి దీపాలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా అడుగులు వేస్తున్నాం. పింఛన్లు, ఉచిత ఇసుక, డీఎస్సీతో పాటు ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వెళ్తున్నాం. ప్రజలకు జరుగుతున్న మంచిని చూసి ఓర్వలేక జగన్ రెడ్డి అసంబద్ధ వ్యాఖ్యాలు చేస్తున్నాడు. రాష్ట్రంలో లా%ഽ%అర్డర్ లేనట్లు మాట్లాడుతున్నాడు. గత ఐదేళ్ల పాలనలో 2లక్షలమంది మహిళలపై అఘాయిత్యాలు జరిగాయి.. ప్రజలను ఎన్నో కష్టాలకు గురిచేశారు. నాడు జగన్ కు ఈ లా%ഽ%ఆర్డర్ గుర్తుకు రాలేదా? నాడు నీచమైన పాలనను సహించలేకే.. ప్రజలు వైసీపీకి డిపాజిట్ కూడా ఇవ్వలేదు. జగన్ ప్రభుత్వంలో మహిళలకు స్వేచ్ఛలేదు.. మహిళలను జగన్ రెడ్డి గౌరవించి ఉంటే నేడు ఈ గతి పట్టేది కాదు. గత పాలనలో ప్రజలు ఎవరూ సంతోషంగా లేరు. ఎక్కడ చూసినా గొడవలే.. నేడు ఆ పరిస్థితి లేదు. గతంలో నారా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే ... ఎన్నో అడ్డంకులు సృష్టించారు. ఎన్నో కవ్వింపు చర్యలు దిగారు.. అయినా నారా లోకేష్ ఎక్కడా అధైర్య పడకుండా ముందుకు వెళ్లి మంగళగిరిలో భారీ మెజార్టీతో గెలిచారు. ఐటీ, పంచాయతీరాజ్ మంత్రిగా గతంలో లోకేష్ ఎన్నో ఉద్యోగాలు కల్పించాడు. గ్రామాల్లో 25 వేల కిలోమీటర్లకుపైగా సీసీరోడ్లు వేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేశాడు. నేడు అనతికాలంలోనే వైజాగ్ లో టీసీఎస్ సాఫ్ట్ వేర్ కంపెనీని తీసుకు వచ్చారు. దాని వలన దాదాపు 10 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. లోకేష్ బాబు నిరంతరం ప్రజలకోసం పనిచేస్తున్నారు. జగన్ రెడ్డికి మతిచెడి మీడియా ముందుకు వచ్చి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడు. ఒకవైపు కార్యకర్తలకోసం, మరోవైపు ప్రభుత్వానికి చేయూతనిస్తూ లోకేష్ బాబు ముందుకు వెళ్తున్నారు. చంద్రబాబు, లోకేష్ ల వలనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం. ఈ అభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి సాధ్యం కాదు. పుంగనూరు, గుంటూరు, బద్వేల్ ఘటనలపై సాక్షిలో తప్పుడు రాతలు రాశారు. ఈ ఘనలకు టీడీపీ కార్యకర్తలకు సంబంధంలేదు. నింధితులను వెంటనే అరెస్ట్ చేశాం.. వారికి కఠిన శిక్షపడేలా చేశాం. దోషులు ఎవరైనా ఉపేక్షించేది లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. వైసీపీ నేతల తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పి కొట్టాలి. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అని మండిపల్లి అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార బాధ్యత భుజాన వేసుకోండి

### కూటమి నేతలకు యనమల దివ్య మార్గనిర్దేశం

ప్రజా భూమి తుని

ప్రజా సమస్యలను గుర్తించి తదనుగుణంగా వాటిని పరిష్కరించాలని తుని ఎమ్మెల్యే యనమల దివ్య కూటమి నేతలకు మార్గనిర్దేశం చేసారు.ఇవాళ తుని మండలం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో తుని అర్బన్, రూరల్ నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే ప్రధానంగా ప్రజాసమస్యలపై సమీక్షించారు.తుని మున్సిపాలిటీలో శానిటేషన్ మెరుగు పర్చాల్సిన అవసరం ఉందని దీనిపై మున్సిపల్ అధికారులకు నిర్దుష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. అలసత్వం చూపితే ఉపేక్షించేది లేదన్నారు.ప్రజాసమస్యలను తెలుసుకుని అధికార్ల దృష్టికి తీసుకెళ్ళాలని ఆమె సూచించారు .మాజీచైర్మెన్ ఇనుగంటి సత్య నారాయణ,మల్ల



గణేష్,మోతుకూరి వెంకటేష్, తటవర్తి రాజా,కుక్కడపు బాలాజీ,లంక సునీల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తుని రూరల్ మండలంలో అమలు జరుగుతున్న అభివృద్ధి పనులపై కూటమి నేతలు సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, పోలిశెట్టి రామలింగేశ్వర రావు, చిటికెల శ్రీనివాసరావు,బోనం చినబాబు బొప్పన రాంబాబు తదితరులతో ఎమ్మెల్యే యనమల దివ్య సమీక్షించారు.

## కృష్ణాపురం గాబు ఊర చెరువు గండ్లు పూడ్చివేతకు చర్యలు

### - ఎమ్మెల్యే కృషితో 8లక్షలు మంజూరు

ప్రజా భూమి తుని

తుని నియోజకవర్గంలో ఆగస్టు సెప్టెంబర్ నెలల్లో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న చిన్న తరహా సాగునీటి పథకాలకు మరమ్మత్తు చేయించి పంటలకు సమృద్ధిగా సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే యనమల దివ్య తెలిపారు.ఇందులో భాగంగా తొండంగి మండలం కృష్ణాపురంలో కురిసిన వర్షాలకు వారా చెరువుకు రెండు మూడు చోట్ల గండ్లు పడ్డాయి.దీంతో సాగులో ఉన్న వరిపంట దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది.తమ సాగునీటి కడగండ్లపై కృష్ణాపురం రైతాంగం ఎమ్మెల్యే యనమల దివ్య దృష్టికి తీసుకెళ్ళారు.రైతుల మొర



ఆలకించిన ఎమ్మెల్యే తక్షణమే స్పందించారు. ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు జలవనరుల శాఖ అధికారులు మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు రూపొందించారు.వీటిని ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడంతో కలెక్టర్ 8లక్షల రూపాయల నిధులను విడుదల చేసారు.ఈనిధులతో త్వరలోనే గండ్లు పూడ్చివేత పనులు ప్రారంభం కానున్నాయి.అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేసిన రైతాంగం తమ సమస్యకు తక్షణ పరిష్కారం చూపించినందుకు ఎమ్మెల్యే యనమల దివ్య కు కృతజ్ఞతలు తెలిపారు.

## హైదరాబాదు టు కొవ్వూరు వయా రౌతు గూడెం రోడ్డుకు భూ సేకరణ

ప్రజా భూమి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండల పరిధిలో నూతన రోడ్డు భూసేకరణ నిమిత్తంజిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి స్థానిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జీలుగుమిల్లి నుంచి పోలవరం వరకు నూతనంగా నిర్మించనున్న జాతీయ రహదారి 365 బీ బీ రహదారి విస్తరణలో భాగంగా భూసేకరణ రికార్డులను పరిశీలిస్తున్న చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల రెవెన్యూ అధికారులు అభివృద్ధి అధికారులు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ విజయానికి కార్యకర్తలే కీలకం

### కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి
### కూటమి విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట

పార్టీ విజయానికి కార్యకర్తలే కీలకమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో గురువారం జరిగిన తెలుగుదేశం,జనసేన,భాజపా పార్టీల కూటమి విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి,ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్,నియోజకవర్గం పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు ,రెడ్డి అనంతకుమారి,జనసేన ఇంచార్జ్ బందారు శ్రీనివాస్ లతో కలసి సత్యానందరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాక మునుపు జరిగిన పట్టభద్రుల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించారని గుర్తు చేశారు.అదే స్ఫూర్తితో ముందుకు సాగి కార్యకర్తలు కూటమికి ఘన విజయాన్ని అందించారని తెలిపారు.అదే స్ఫూర్తితో పనిచేసి తెలుగుదేశం జనసేన,భాజపా కూటమి అభ్యర్థిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో వస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోసం కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం అసెంబ్లీ ఎన్నికల్లో అండగా నిలిచిన వారిలో పట్టభద్రులు ఉన్నారని మరలా తమ కోసం ప్రత్యేకంగా వచ్చిన ఈ పట్టభద్రుల ఎన్నికలలో ఉభయ గోదావరి జిల్లా అభ్యర్థికి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతు ఇవ్వాలని సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు,కంఠంశెట్టి శ్రీనివాస్,అయినవిల్లి సత్తిబాబు, పాలూరి సత్యానందం,ముత్యాల బాబ్జి,గుత్తుల పట్టాభి రామయ్య, మెర్ల గోపాల స్వామి, కంఠంశెట్టి చంటి, తోట స్వామి, సూరపారెడ్డి సత్య మరియు కూటమి నాయకులు కార్యకర్తలు.





# సమగ్ర సమాచారంతో రాని అధికారులపై ఎంపీ ఆగ్రహం

**4 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రిలో వసతుల కల్పన.**

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి - ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**



ప్రజాభూమి, ఏలూరు

ఏలూరు పార్లమెంట్ పరిధి లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి తాము కృషి చేస్తున్నట్టు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు కలెక్టరేట్లోని గౌతమి సమావేశ మందిరంలో బుధవారం జరిగిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, కలెక్టర్ కె. వెట్రి సెల్వి తో కలిసి ఎంపి పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వసతులు, సమస్యలు, వైద్యులు, సిబ్బంది పోస్టుల ఖాళీలు తదితర అంశాలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సమీక్షించారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు పరిశీలించాలని, ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని త్వరలో ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఆస్పత్రి ఆధునికీకరణ అంశాన్ని ఎమ్మెల్యే రాధాకృష్ణతో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమావేశానికి వైద్యులు సమగ్ర సమాచారంతో రాకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల నడుమ సమన్వయం కొరవడిందని, ఇది మంచి పద్ధతి కాదు అని బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటె%శీ%డెంట్ డాక్టర్ సుధాకరరావు, ఆర్. ఎం. ఓ డాక్టర్ దుర్గా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై దాడి 14 మంది అరెస్ట్



ప్రజాభూమి,టి.నరసాపురం.

మండలంలోని అప్పలరాజు గూడెంలో పేకాట నిర్వహిస్తున్నారని సమాచారంపై టీ నర్సాపురం ఎస్సై సిబ్బందితో కలిసి దాడి చేసి 14 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి1,79,500/ నగదును ,4 మోటార్ సైకిల్ లను,2 కార్లు మరియు52 పేక ముక్కలను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జయ బాబు తెలిపారు

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన బాలరాజు



ప్రజాభూమి, జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా పోలవరం నియోజక వర్గం జీలుగుమిల్లి మండలం రాచన్న గూడెం గ్రామంలో ఇటీవల యాక్సి డెంట్లో మృతి చెందిన సింగలదేవి సత్యనారాయణ నివా సానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామ ర్శించిన పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు. జీలుగుమిల్లి గ్రామంలో కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన సీనియర్ కార్యకర్త గుడెల్లి భాగ్యం కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు గురువారం పరామర్శించారు. ఈయన వెంట మండల మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు సరదా ప్రసాదు, సొసైటీ మాజీ ఛైర్ పర్సన్ బోడ శ్రీనివాస్ రెడ్డి. ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాభూమి, బుట్టాయగూడెం.

బుట్టాయగూడెం 33 కెవి విద్యుత్సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని సబ్ స్టేషన్ లైన్ ఇన్స్పెక్టర్ సున్నం వెంకటేశ్వర రావు తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు, ఇతర నిర్వహణ నిమిత్తం ఈనెల 26వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా నిలిపివేయబడుతుందని చెప్పారు.

# 31వ న ఏఐటియుసి 105 వ ఆవిర్భవ దినోత్సవాన్నిగణంగానిర్వహించాలి: కారం ధారయ్య




ప్రజాభూమి ,వేలేరుపాడు

ఈనెల31న ఏ ఐ టి యు సి ఆవిర్భావ దినోత్స వాన్నీ వాడ వాడలా ఘనంగా నిర్వహించాలని ,పతాకవిష్కరణ సభలు ,సమావేశాలు నిర్వహించాలని ఏఐటియుసి మండల కార్యదర్శి కారం దారయ్య గురువారం ఒక ప్రకటనలో కోరాతూ, కార్మిక శ్రేణులకు పిలుపునిచ్చారు. శ్రమజీవుల కోసం ఏఐటీయూసీ చేసిన పోరాటాలు త్యాగాల వారసత్వాన్ని ప్రతిజ్ఞ చేయాలని ఆయన కోరారు. భారతదేశ విముక్తి కోసం స్వాతంత్ర పోరాటంలో ఏఐటీయూసీ పాత్రను కార్మిక వర్గాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ,అంగన్వాడీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కౌలూరి సైదా, మండల కార్యదర్శి చందా రమాదేవి, కుంజా వెంకటలక్ష్మి, పిట్టా రమ, మడకం సరోజిని , లీలావతి, జి వెంకటేశ్వరి, నాగమణి, మహాలక్ష్మి , వీరభద్రమ్మ, శ్రీకాంత తదితరులు ఉన్నారు.

# ప్రజా ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశం







ప్రజాభూమి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం లోని ప్రజా ప్రెస్ క్లబ్ 6వ కార్యవర్గ సమావేశం గురువారం స్థానిక గడ్డమనగు కాంప్లెక్స్ లో అధ్యక్షులు కొప్పుల సాయి ఆధ్వర్యంలో లో జరిగింది.నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి సమావేశం కావడం తో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై అలాగే ప్రభుత్వ అందించే జర్నలిస్టుల సంక్షేమం పై చర్చించారు.సమాజం లో విధిగా పని చేసే విలేఖర్లకు ప్రభుత్వం తోడ్పాటిగా ఉండాలన్నారు.అలాగే వృత్తి పై ఆధారపడి ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచిత భీమా సౌకర్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు సేతుకూరి నాగరాజు ఉపాధ్యక్షులు చాపల లక్ష్మణ్,కార్యదర్శి సిరిసెట్టి రాఘవులు,సభ్యులు కూరాకుల సత్యనారాయణ,జాల వంశి,నల్లమోతుల లక్ష్మయ్య, యాండ్ర శేఖర్,అందుగుల నానాజీ,కాగితాల సూర్య చంద్రం,నంబూరి అశోక్,యార్లగడ్డ శివ,భక్కా శివ,ఒరిగేటి శంకర్ రావు(బెంజి) పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులకు న్యాయం చేస్తాం: టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్

ప్రజాభూమి, వేలేరుపాడు



పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులుగా మారే ప్రతి ఒక్కరికి న్యాయం చేసేందుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని వేలేరుపాడు మండల టిడిపి అధ్యక్షులు అమరవరపు అశోక్ స్పష్టం చేశారు. నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, స్ట్రక్చర్ వేల్యూస్ లో జరిగిన అవకతవకలపై గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, 2014 నుంచి 19 వరకు గల తెలుగుదేశం ప్రభుత్వంలో పోలవరం నిర్వాసితులకు భూములకు ఎకరానికి 10 లక్షల 85వేల రూపాయల నష్టపరిహారం అందించడం జరిగిందని, అదేవిధంగా పునరావాస కాలనీలో గృహ నిర్మాణాలను 80% పైగా పూర్తి చేయడం జరిగిందన్నారు. అదే సమయంలో అల్లూరి జిల్లా లోని పలు ముంపు గ్రామాలలోని నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తో పాటు ,గృహ నష్టపరిహారాలు అందించటం జరిగిందన్నారు. తదుపరి 2019లో ఎన్నికల రావటం ఆ ఎన్నికలలో తెలుగుదేశం ఓటమి చెందటం , వైసిపి ప్రభుత్వం బూటకపు హామీలతో గద్దెనెక్కిన సంగతి అందరికీ తెలిసిందేనని, ఎన్నికల ముందు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలవరం నిర్వాసితులను అనేక రకాల బూటకపు హామీలతో నిండా ముంచారని పేర్కొన్నారు. తన తండ్రి రాజశేఖర్ రెడ్డి పాలనలో 1,15,000 ఇచ్చిన ప్రతి ఎకరాకు ఐదు లక్షలు ఇస్తానని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఆరు లక్షల 36000 ను, 10 లక్షలకు పెంచి ఇస్తానని, ఇలా ఎన్నో రకాల ప్రకటనలు చేసిన సంగతి అందరికీ తెలిసిందేనన్నారు. తీరా గద్దెనెక్కాక ఏ ఒక్క హామీ నెరవేర్చక పోగా, నిర్వాసితుల ఊసే ఎత్తని పరిస్థితి నెలకొందని, ఇదే కాక గతంలో టిడిపి పాలనలో సర్వేలు చేసి, గృహ నష్టపరిహారాలను న్యాయబద్ధంగా నిర్దేశించడం జరిగిందని , ఆ విధంగా నిర్దేశించిన జాబితాను సైతం ఆనాడే విడుదల చేసిన సంఘతి అందరికీ తెలిసిందే అన్నారు. ఆ జాబితాను వైసీపీ పాలనలో తారుమారు చేసి, గృహ నష్టపరిహారాలను భారీగా కుదించి, వారికి అనుకూలమైన వారికి పెంచుకోవడం జరిగిందని, ఈ విషయం అదే పార్టీలోనే కొందరి వ్యక్తుల ద్వారా తెలుసుకున్న తాము ,లిస్టుని విడుదల చేయమని ఎన్నిసార్లు అడిగినా అప్పటి అధికారులు ఇవ్వలేదన్నారు. దానితో తాను ఆర్టిఏ చట్టం ద్వారా కోరినప్పటికీ ఇవ్వకపోగా నిర్లక్ష్యపు సమాధానాలు చెప్పారని, ప్రస్తుతం సైతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ, అదే అధికారులు ఉండటంతో తారుమారు చేసిన లిస్టును బయట పెట్టేందుకు నిరాకరించుతూ వస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని తాము ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లడంతో ,ఆయన ఆదేశాల మేరకు బుధవారం పొందగలిగామన్నారు. తీరా ఆ లిస్టు చూస్తే ఒక్క జగన్నాధపురం గ్రామంలోనే 335 గృహాలకు గాను 140 గృహాలను లిస్టులోనే లేకుండా లేపి వేయడం జరిగిందని ,మిగిలిన గృహాలకు సైతం వందకు 75% కుదించి వేయడం జరిగిందన్నారు. ఈ విధంగా కొందరి నిర్వాసితులకు నష్టపరిహారాలను తగ్గించి, వైసీపీకి అనుకూలమైన గృహాల నష్టపరిహారాలను భారీగా పెంచుకున్నారని లిస్టును చూశాక తేటతెల్లమైందన్నారు. లిస్టును పాత్రికేయులకు బహటంగా చూపించారు. ఈ విధంగా గృహాలు లిస్టులో లేనివారు ఎంతోమంది తమను ఆశ్రయించడం జరిగిందని, వారందరికీ న్యాయం చేసేందుకే తాము ఎంపీ, ట్రై కార్డు చైర్మన్ బొరగం శ్రీనివాసులు దృష్టికి పలుమార్లు ఈ సమస్యను తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఈ విధంగా అవకతవకలు జరిగిన విషయాన్ని ఎంపీ పుట్ట మహేష్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లడంతో, ఆయన నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వని తప్పక న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం తమకెంతో సంతృప్తి ని ఇచ్చిందని అశోక్ పేర్కొన్నారు. ఈ పాత్రికేయులు సమావేశంలో టిడిపి మండల కార్యదర్శి కట్టం రాంబాబు, నాయకులు రామారావు ,కొమ్మన వెంకటేశ్వర్లు, నూపా శ్రీరాములు, కరటూరి రాధాకృష్ణ, మాజీ జెడ్పిటిసి శాఖమూరి సంజీవులు, తెలుగు యువత మండల అధ్యక్షులు కోటిపల్లి ముత్యాలరావు, తెలుగు యువత నాయకులు బెజవాడ మురళి, గిరిజన సంఘ జిల్లా నాయకుడు గొంది నాగేశ్వరరావు తదితరులంతా ఉన్నారు.

# భూమిలేని గిరిజన పేదలకు భూములు పంచాలి:సిపిఎం డిమాండ్

ప్రజాభూమి,బుట్టాయగూడెం



ఏ డబ్లు డి,గయాళ్ల,ప్రభుత్వ పోరంబోకు భూములను స్థానిక గిరిజనులకు పంచాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని జైనవారిగూడెం మహిళా సమైక్య భవనంలో సీతారామనగరం గ్రామ రెవిన్యూ గ్రామసభకు మండల తహసీల్దార్ పి వి చలపతి రావు, పంచాయతీ సర్పంచ్ తాటి సీత, రెవిన్యూ సిబ్బంది హాజరైయ్యారు. ఈసందర్భంగాపిడకప్పగూడెం, జైనవారిగూడెం గ్రామాలలో ఉన్న గిరిజనుల భూసమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని సీతారామనగరం,జైనవారిగూడెం రెవిన్యూ గ్రామాలలో వందలాది ఎకరాలు భూమి గిరిజనేతరులు ఏ ఆధారం లేకపోయినా భూముల్ని సాగు చేస్తున్నారని తెలిపారు. పిడకప్పగూడెం గ్రామానికి చెందిన 15కుటుంబాలు సీతారామనగరం రెవిన్యూలో నలభై ఏళ్లుగా భూములను చేస్తున్నా కోర్టు తీర్పులు ఉన్న ఆ భూములను గిరిజనుల పేరుతో నమోదు చేయడం లేదన్నారు.జైనవారిగూడెం రెవిన్యూ గ్రామంలో ప్రభుత్వ, పోరంబోకు భూమి చట్టాల అనుగుణంగా స్థానిక ఇనుమూరు గిరిజనులకు పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు. స్థానిక గిరిజనులకు చెందాల్సిన భూమి అక్రమ పద్ధతుల్లో గిరిజనేతరులు అనుభవిస్తూ స్థానిక గిరిజనులపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. గిరిజనేతరులు అనుభవిస్తున్న ఆ భూముల రికార్డులు టైటిల్ వెరిఫికేషన్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఏజెన్సీ భూ వివాదాల్లో రెవిన్యూ అధికారులు ఇరు పక్షాల రికార్డులు పరిశీలించేవారని గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇరుపక్షాల రికార్డులు సమగ్రంగా విచారణ చేపట్టాల న్నారు. తరతరాలుగా భూముల్లో ఉన్న గిరిజనులకు హక్కు పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రతీ ఏటా గిరిజనులే పంటలు పండిస్తుంటే రెవిన్యూ అధికారులు పంటల నమోదు చేయడం లేదని విమర్శించారు. డి ఫారం పట్టా ఉన్న భూముల్లో పంటల నమోదు చేయడం లేదని ఏ హక్కు లేని గిరిజనేతరులకు పంటల నమోదు చేస్తున్నారని అన్నారు. తక్షణమే గిరిజనులు సాగుచేస్తున్న భూముల పంటలు నమోదు చేస్తూ హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గిరిజనులతో మండల కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కారం భాస్కర్,నాయకులు జోడే సూర్యచంద్ర రావు, అన్నపూర్ణ, శ్రీనివాసరావు,ఎం రాజు,తాటి సీత, దుర్గమ్మ,కృష్ణ,దాడి వెంకటలక్ష్మి, కొవ్వాసు నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

# మరొక ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల ఏర్పాటుకు కృషి

## ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ కుమార్





ప్రజాభూమి, బుట్టాయగూడెం.

పోలవరం నియోజకవర్గంలో మరొక ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ కుమార్ అన్నారు. మండలంలోని విప్పలపాడు ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలను పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ తో కలిసి గురు వారం ఎంపీ మహేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఎంపీ ఘన స్వాగతం తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, ఐటీడీఏ విద్యాశాఖ సిబ్బందితో పాఠశాలలో ఉన్న సౌకర్యాలను , విద్యార్థుల ఉత్తీర్ణత వివరాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులకు అందు తున్న సౌకర్యాలపై స్వయంగా ఆరా తీశారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి పాఠశాలకు వస్తానని, అభివృద్ధిని సమీక్షి స్తానని తెలిపారు. నియోజకవర్గంలో మరొక ఏకలవ్య ఆదర్శ గురుకులపాఠశాల ఏర్పాటు అవసరమై ఉందని దానికోసం చర్యలు చేపడతామని అన్నారు. జీవితంలో ఉన్నత స్థితిని పొందాలంటే విద్య ఒకటే మార్గమని అన్నారు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన తాను తన తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉన్నత విద్యలను అభ్యసించడం వలనే ప్రస్తుతం తాను ఉన్న స్థానానికి చేరుకోవడం సాధ్యమైందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని హితవు పలికారు. రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు మాట్లా డుతూ అన్ని సౌకర్యాలతో విద్యార్థులకు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నత విద్యనందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పోలవరం శాసనసభ్యులు బాలరాజు మాట్లా డుతూ ఈ పాఠశాల అభివృద్ధితోపాటు, ఈప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి ఎంపీ మహేష్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వం నుండి తాను, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు కలిసి అవసం˘మైన నిధులు సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రవ్వ నాగేశ్వరరావు, వైస్ చైర్పర్సన్ తెల్లం(మొడియం) నాగమణి, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్ర మోహన్, మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, ఐటీడీఏ ఏపీవో పివీ శ్రీనివాస నాయుడు, డివైఈవో ఏ నీ, ఏఎంఓ సిరమయ్య, ఏ టి డబ్ల్యూ ఓ శ్రీవిద్య, ఏకలవ్య పాఠశాల సిబ్బంది, జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్యాలు సాధించాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ డి. దుర్గామహేశ్వరరావు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని బుట్టాయిగూడెం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ డి. దుర్గా మహేశ్వరరావు అన్నారు. కళాశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మునీంద్ర రావు అధ్యక్షతన మత్తు పదార్థాలు వినియోగ వ్యతిరేక అవగాహన కార్యక్రమం డ్రగ్స్ నష ముక్త భారత్ అభియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై దుర్గా మహేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని హితవు పలికారు. మత్తు పదార్థాల వాడకం వలన విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినడమే గాక, తీవ్ర అనారోగ్యాల పాలవడం ఖాయం అన్నారు. చెడు వ్యసనాలకు బానిసలైన వారి కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని హెచ్చరించారు. దురలవాట్లకు ప్రోత్సహించే తోటి వారి పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మునీంద్ర రావు మాట్లాడుతూ విద్యార్థులు సత్సంకల్పంతో, మంచి అలవాట్లతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు. మంచి విద్యార్థులతోనే మంచి సమాజం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిండు నూరేళ్ల జీవితానికి రెండు పోలియో చుక్కలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




చిన్నారులు పోలియో మహమ్మారి బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వైద్యుల సూచనల మేరకు పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ పోలియో నివారణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పోలియో వ్యాధి నివారణ కోసం ఆల్బర్ట్ సబిన్ శాస్త్రవేత్త 1962 అక్టోబర్ 24న పోలియో వ్యాక్సిన్ చుక్కల మందును కనుగొన్నారని తెలిపారు. ఈ రోజున పోలియో వ్యాక్సిన్ కు లైసెన్స్ లభించడంతో పోలియో దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. నిండు నూరేళ్ల ఆరోగ్యకరమైన చిన్నారుల జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను డాక్టర్ అడ్డాల కోరారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,చింతపల్లి సుబ్బారావు, రవిశంకర్ పట్నాయక్, రాజా తదితరులు పాల్గొన్నారు.

# కిర్లంపూడి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక...

## ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులుగా ఉడతా అప్పారావు,తుమ్మల సుబ్బు



ప్రజాభూమి కిర్లంపూడి

కిర్లంపూడి మండల ప్రెస్ క్లబ్ సమావేశం కిర్లంపూడి శ్రీ సత్య దేవా కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. ఇటీవల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ప్రెస్ క్లబ్ సభ్యుల సమక్షంలో అధ్యక్షుడిగా ఉడతా అప్పారావు, కార్యదర్శిగా తుమ్మల సుబ్బు,గౌరవ అధ్యక్షులుగా బొండా కృష్ణ,గౌరవ సలహాదారునిగా మొల్లేటి సాంబశివ,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా నేదూరి లక్ష్మణరావు,సహాయ కార్యదర్శిగా ముద్రగడ రమేష్ కుమార్,కోశాధికారిగా శరకణం వెంకట నాగేంద్ర కుమార్,ఉప కోశాధికారిగా చెప్పుల రాంబాబు,ఆర్గనైజింగ్ కార్యదర్శి బత్తిన సత్యనారాయణలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ప్రెస్ క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.అనంతరంసమావేశంలో జర్నలిస్ట్ సంక్షేమం,అభివృద్ధి,విధి విధానాల రూపకల్పనపై సభ్యులు చర్చించారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం,సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతామని,ప్రతి జర్నలిస్టుకి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడమే కాకుండా, నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పెంటకోట సాయిబాబు,శరకణం కృష్ణ,దొడ్డా బాబ్జి,మూరా చంటిబాబు,మత్రా చిట్టిబాబు,యనమల జ్యోతిబాబు,సోరపురెడ్డి పెదబాబు,గండే నాని,తిరునగరి కృష్ణ,ఆడారి సురేంద్ర,ఆడారి గంగబాబు,దాడిశెట్టి అయ్యప్ప స్వామి పాల్గొన్నారు.

# సైబర్ ప్రోలాక్ పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రత్తిపాడు సిఐ అప్పారావు




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

స్పార్క్ ఫౌండేషన్ సైబర్ ప్రోలాక్ పోస్టర్ ను ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పారావు చేతుల మీదగా గురువారం ఆవిష్కరించారు. స్పార్క్ ఫౌండేషన్ మరియు ప్రకృతి పరిరక్షణ సంస్థ కలిసి నిర్వహిస్తున్న సైబర్ ప్రోలాక్ హ్యాక్ కాంక్లేవ్ అవగాహన సదస్సును నవంబర్ ఒకటవ తేది శుక్రవారం నాడుఏలేశ్వరం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు ఉదయం 9 కు భారీ అవగాహన సదస్సు నిర్వహించ బోతున్నాట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే పరుపుల సత్య ప్రభా రాజా ,పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు స్పార్క్ ఫౌండేషన్ చైర్మన్ మరియు ఎథికల్ హ్యాకర్ సాయి సందీప్ ,ప్రకృతి పరిరక్షణ సంస్థ ఫౌండర్ అధ్యక్షులు ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ ఎస్ విజయ్ బాబు విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రియల్ టైం సైబర్ దాడులపై అవగాహన సైబర్ దాడిలను నుండి మహిళలు ఎలా రక్షణ పొందాలి. రియల్ టైం హ్యాకింగ్ పై ఆ రోజు సాయి సందీప్ సెమినార్ ఇవ్వనున్నాట్లు వివరించారు .ఈ కార్యక్రమంలో స్కూలు కాలేజ్ విద్యార్థులు మరియు ఏలేశ్వరంలో ఉన్న గ్రామస్తులు అందరూ కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తో పాటు అందరూ ఈ కార్యక్రమానికి ఆహ్వానితులే అని డాక్టర్ ఎస్. విజయ్ బాబు స్పార్క్ చైర్మన్ ఎస్.సాయి సందీప్ పిలుపు ఇచ్చారు. ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వరరావు చేతుల మీదగా కూడా ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ లో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ అనుసూరి నాగేశ్వరరావు స్పార్క్ కోఆర్డినేటర్ రవి కిరణ్,ప్రకృతి పరిరక్షణ సంస్థ సభ్యులు సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ్ కళాశాలలో ప్రారంభమైన సాంకేతిక విద్యా ఉత్సవాలు

ప్రజాభూమి, గొల్లప్రోలు

గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని ఆదర్ష్ ఇంజనీరింగ్ కళాశాలలో 3 రోజులపాటు జరిగే సాంకేతిక విద్యా ఉత్సవాలు గురువారం కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు చేతులు మీదుగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ టెక్ ఫెస్ట్ కు వివిధ కళాశాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ విద్యార్థులకు మొదటి రోజు కార్యాచరణలోని భాగంగా పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్ పో అనే అంశాలపై పోటీలు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్స్ వి.శ్రీనివా సరావు, వై వి ఎన్ రాజశేఖర్ తెలిపారు.అంతేగాక 24 గంటల హ్యాక్ థాన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ విద్యార్థులకు స్మార్ట్ బ్రిడ్జ్ ప్రతినిధులు ద్వారా శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బుర్రా అనురాధ, వివిధ బ్రాంచుల విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గృహ సముదాయల మధ్యలో బ్రాందీ షాపులు వద్దంటూ పార్టీలకు అతీతంగా ప్రజా ఆందోళన.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



గృహ సముదాయల మధ్యలో బ్రాందీ షాపు పెట్ట వద్దంటూ గత ఐదు రోజులుగా ఆ ప్రాంత నివాసులు వివిధ రూపాల లో ఆందోళన చేస్తున్నప్రజా ఆందోళన కి రోజు రోజుకి మద్దతు పెరుగుతుంది. గురువారం ఆ ప్రాంత ప్రజలకు మద్దతుగా పార్టీలకు అతీతంగా అన్ని పార్టీ ల శ్రేణులు మద్దతుగా వారికీ బాసటగా నిలిచారు. ఏలేశ్వరం నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పైలా సత్యనారాయణ ఆందోళనకారులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మద్యం పాలసీ చేపట్టిన ప్పుడు సుమారు ముప్పై మంది మహిళలు మద్యం దుకాణాలు ఇళ్ల మధ్యలో ఉన్నాయని అంటూ సంతక సేకరణ చేస్తే ఆ ప్రదేశాలలో మద్యం దుకాణాలు నిలుపుదల చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం మహిళా పక్షపాతని ఆయన గుర్తు చేశారు. ప్రజలు ఎన్ని మార్లు ఉద్యమాలు చేస్తున్న అధికారులకు చీమకుట్టినట్టైనా లేదని అన్నారు. 15 వ వార్డ్ లో జనావాసాల మధ్య నూతనంగా ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణాలను నిలుపుదల చేయకుంటే వామపక్ష పార్టీలు, ప్రజల మద్దతును కూడగట్టుకుని ఆందోళనకారులతో ఉద్యమానికి నడుంబి గిస్తామని ఆయన హెచ్చరించారు. మహిళలు ప్రజా ఆందోళన మొదలు పెట్టిన దగ్గర నుండి వారికి మద్దతుగా వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన 15 వ వార్డు కౌన్సిలర్ సామంతుల సూర్య కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకుడు జామి ఆదినారాయణ, చుట్టు పక్కల ప్రజలు, మహిళలు మాట్లాడుతూ ఇళ్ల మధ్యలో మద్యం షాపుల వల్ల నివాసముంటున్న మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడతాం అంటూ ఎన్ని మార్లు అధికారులకు మొర పెట్టుకున్న వారి తీరు మారటం లేదని ఇదిలానే కొన సాగితే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామంటూఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అహర్నిశలు శ్రమపడి గెలుపించుకుందాం

కాకినాడ సిటీ నియోజకవర్గం కూటమి విస్తృత స్థాయి సమావేశంలోఎమ్మెల్యే కొండబాబు రాంభూపాల్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ.



రానున్న ఉమ్మడి తూర్పు - పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి అఖండ విజయం చేకూర్చేందుకు ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో శ్రమించాలని కూటమి నాయకులుగురువారం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయలసీమ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న ఓటరు నమోదు తదితర అంశాలపై కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురువారం శాసనసభ్యులు వనమాడి కొండబాబు అధ్యక్షతన కాకినాడ సిటీ నియోజకవర్గ ఎన్ డి ఎ కూటమి విస్తృతి స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు మరియు రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ తోట సుదీర్, బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరు రామ్ కుమార్, ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తదితరులు ప్రసంగించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా తేడా ఉంటుందని, గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు వేసినప్పటికీ పట్టభద్రులు మళ్లీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు అయిన తరువాత ఆ ఓటు రద్దవుతుందని, ఆ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఖచ్చితంగా డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు కావాల్సి ఉంటుందన్నారు. 2018లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల జాబితా, ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల జాబితా, ప్రజా సాధికార సర్వే జాబితా గ్రాడ్యుయేట్ ఓటర్లను గుర్తించేందుకు ఉపయోగపడుతుందన్నారు. 90 శాతం మంది గ్రాడ్యుయేట్లు కూటమికి అనుకూలంగా ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకుని గ్రాడ్యుట్స్ ఓటు నమోదు చేయించి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తలాటం సత్య, పెంకే శ్రీనివాస్ బాబా, నాగిడి నాగేశ్వరరావు, అడబాల సత్యనారాయణ, పెసింగి ఆదినారాయణ, గ్రంధి నారాయణరావు, సుంకర తిరుమల్ కుమార్, కొండమూరి సత్యనారాయణ, బిజెపి నాయకులు కొండేటి గంగాధరం, హరి రామ ప్రసాద్, కర్రి పాపారావు, గాలి దేవర శేఖర్, దొడ్డి వీరేంద్ర, జనసేన నాయకులు అట్ల సత్యనారాయణ, పి. రాజేశ్వరి, లీల, జనసేన జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తన భర్త వాటాగా ఇచ్చిన ఇల్లు ఖాళీ చేయించేందుకు స్థానిక నాయకులతో కలిపి హత్య చేయించేందుకు కుట్ర పన్నుతున్నారు...

## తిరుమాలి మహిళ నాగమణి ఆవేదన....



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామానికి చెందిన టేకు నాగమణి అనే మహిళ తన భర్త వీరబాబు మరణించడంతో ఆయన వాటాకు వచ్చిన ఇంట్లో నివాసముంటున్న తన బంధువులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కలిపి ఆ ఇంటిని కాళీ చేయించేందుకు తనను హత్య చేసేందుకు కుట్ర పన్నుతున్నారని గురువారం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతూ అధికారులకు ఫిర్యాదు చేసింది. తిరుమలి గ్రామంలో తన అత్తమామలు ఇల్లు తన భర్తకు వచ్చిన వాటా మూడు సెంట్లు రేకుల షెడ్డులో నివాసముంటున్న తనను తన భర్త వీరబాబు అన్నదమ్ములు తప్పుడు డాక్యుమెంట్తో రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఆ స్థలాన్ని అమ్మినట్లు రెండుసార్లు డాక్యుమెంట్లు సృష్టించారన్నారు. వీరికి మద్దతుగా ఆ గ్రామానికి చెందిన కోరుకొండ నూకరాజు దేవరకొండ నాగేశ్వరావు గుణంపర్తి వీరబాబు అనేవారు ఈ కుట్రలో భాగస్వాములుగా ఉన్నారని వారి వల్ల నాకు ప్రాణాపాయం పొంచి ఉందని ఆమె మండల్ తాసిల్దార్ కార్యాలయ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. తాను నివాసముంటున్న ఇంటికి గ్రామపంచాయతీ పన్ను పొజిషన్ సర్టిఫికెట్ స్థలం పట్టా కరెంట్ బిల్లులు అన్ని హక్కులు ఉన్నప్పటికీ తనను హత్య చేసి తన శవాన్ని పార్సిల్ చేసి దూర ప్రాంతంలో పడివేసేందుకు కుంట్ర పన్ను తున్నారని టేకు నాగమణి ఆరోపించింది. తన ఇంటిని స్వాధీన పరుచుకొని తనను హత్య చేసేందుకు యత్నించే కుట్రలో బాలభాగస్తులు అవుతున్న ఆ ముగ్గురిపై ప్రభుత్వ ఉన్నత అధికారులు వెంటనే చర్యలు చేపట్టి తనకు న్యాయం చేయాలని లేకుంటే తన హత్య చేసే కుట్ర పన్నుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆమె మండల తాసిల్దార్ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమెకు మద్దతుగా సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ రావు సోమల కుశల కందుల కాంతి కుమార్ తదితరులు మద్దతు పలికిన వారిలో ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

## ఇచ్చిన హామీలను తక్షణమే కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లో ఈరోజు లక్ష్మీవారం భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించాలని రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందుబాటులో కిత్వరగా తీసుకురావాలని కోరుతూ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ చేబ్రోలు క్యాంప్ ఆఫీస్ కి భవన నిర్మాణ కార్మిక సంఘ మూడు మండలాల నాయకులు వారువచ్చి అక్కడ వినతిపత్రం ఇవ్వడం జరిగినది .పిఠాపురం పట్టణ అధ్యక్షులు డి సత్యనారాయణ చేబ్రోలు నాయకులు పి రమణ.యు కొత్తపల్లి నాయకులు సిహెచ్ సాంబశివ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో రాకముందు మేము అధికారంలోకి వస్తే కొస్తే ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తాం అని చెప్పడం జరిగిందని .అయినా నేటికీ కూడా నాలుగు నెలల అవుతున్న ఇసుకను అందుబాటులోకి తీసుకు రాకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు చాలా తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని రాష్ట్ర కూటమి ప్రభుత్వం త్వరగా ఉచితఇసుకను ఎవరైతే నిర్మాణం చేపట్టే యజమానులు ఉన్నారో వారికి ప్రభుత్వం స్వయం పర్యవేక్షణలో ఇసుక ఉచితంగా సరఫరా చేస్తే కార్మికులకు ఆదుకున్నట్టు అవుతుం దని రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారంలోకి వస్తే వెల్ఫేర్ బోర్డు కూడా పునరుద్ధరణ చేస్తాం అని చెప్పడం జరిగిందని.వెంటనే సంక్షేమ బోర్డులో పెండింగ్లో ఉన్న క్లైములు విడుదల చేయాలని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కే.చిన్న. విశ్వనాథం. కే. రమణ. నందీశ్వరరావు. పి. వీరబాబు. ఎస్. సత్తిబాబు. కేవీపీ .సత్యనారాయణ, డి. నాగేశ్వర రావు. ఏ. వాస. ఎం సత్తిబాబు. కరణం.శ్రీను. వజ్రం. పాల్గొన్నారు.



# అసంపూర్తిగా నిలిచిపోయిన వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు

## - తక్షణమే పూర్తి చేయాలని గొల్లప్రోలు వాసుల డిమాండ

ప్రజాభూమి, గొల్లప్రోలు






పట్టణ వాసుల చిరకాల వాంఛ అయిన మొగలి సూర్యుడు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గొల్లప్రోలు లోని సూర్యుడు చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు దశాబ్ద కాలం పైగా గడుస్తున్న పనులు పూర్తి కాకపోవడం పై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో అప్పటి కేంద్ర మంత్రి పల్లంరాజు, ఎమ్మెల్యే వంగా గీతా విశ్వనాథ్ చొరవతో వాకింగ్ ట్రాక్ నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు కాగా కొంతమేర పనులు నిర్వహించారు. ఆ సమయంలో రాష్ట్రం విడిపోయి ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోయాయి. అనంతరం టిడిపి అధికారం చేపట్టడంతో అప్పటి ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ చెరువు చుట్టూ రక్షణ గోడను నిర్మించారు. అయితే చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ పనులు మాత్రం జరగలేదు. తదనంతరం వైసీపీ అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యేగా గెలుపొందిన పెండెం దొరబాబు చెరువు చుట్టూ గట్టును అభివృద్ధి చేసి వాకింగ్ టాక్ నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చినప్పటికీ ఎటువంటి పనులు జరగలేదు. కాగా కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం లో భాగంగా వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో సుమారు 8 నెలల క్రితం ఎ న ం ల ం చే వ ట్టా ర ం. చెరువు చుట్టూ గట్టుపై ఉన్న తుప్పలు తొలగించి చుట్టూ ఫెన్సింగ్ వేసారు. చెరువు చుట్టూ నడవడానికి వీలుగా ట్రాక్ నిర్మించక పోవడం, లైటింగ్ ఏర్పాటు చేయక పోవడం వంటి పనులు అసంపూర్తిగా నిలిచి పోయాయి. సదరు పనులకు సంబంధించి అధికారులు గాని, కాంట్రాక్టర్ కానీ నగర పంచాయతీకి ఎటువంటి సమాచారం ఇవ్వలేదన్న ఆరోపణలు ఉన్నాయి. పనులు నిలిపివేసి నెలలు గడుస్తున్నా తిరిగి పనులు ప్రారంభించకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలువురు నగర పంచాయతీ ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రశ్నిస్తే కేంద్ర ప్రభుత్వ పథకం కింద ఎవరో ఒక కాంట్రాక్టర్ పనులు చేపట్టారని ఆ పనులకు సంబంధించి తమకు ఎటువంటి సమాచారం లేదని ఉదాసీనంగా సమాధానం ఇస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొల్లప్రోలు గ్రామపంచాయతీ నుండి నగర పంచాయతీగా మార్పు చెందినప్పటికీ సౌకర్యాల విషయంలో మాత్రం ఎటువంటి మార్పు రాలేదని పలువురు పేర్కొంటున్నారు. గ్రంథాలయాలు, పార్కులు ఏర్పాటు కావాల్సి ఉన్నా ఇంతవరకు ఏర్పాటు జరగకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శరీర ఆరోగ్య కోసం చాలా మంది వాకింగ్ చేస్తున్నా సరేనా ప్రదేశం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి పైనా, స్థానిక రైల్వే స్టేషన్ ప్లాట్ పామ్ పైనా కొంతమంది వాకింగ్ చేస్తున్నా ఆ ప్రదేశాలు సురక్షితం కాదన్న భయం వ్యక్తమవుతోంది . విశ్రాంత ఉద్యోగులు, వృద్ధులు సాయంత్రం సమయంలో సేద తీరేందుకు కూడా సరైన ప్రదేశం లేదు. కనీసం వాకింగ్ ట్రాక్ నిర్మాణం అయినా పూర్తయితే ఇటు వృద్ధులకు, అటు వాకింగ్ చేసే వారికి అనుకూలంగా ఉంటుందని భావిస్తే పనులు అసంపూర్తిగా నిలిపివేశారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నగర పంచాయతీ ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ పెండింగ్ కేసులు వెంటనే పరిష్కరించండి

## - జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం

జాతీయ రహదారి -216 , కోటిపల్లి- నరసా పురం రైల్వే లైన్ పెండింగ్ కేసులు,అభ్యంతరాలు, క్లెయిమ్స్ సర్వే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి త్వ రితగతిన పనుల పునరు ద్ధరణకు చర్యలు చేప ట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికా రులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరే ట్లో జిల్లా జాయింట్ కలె క్టర్, టీ నిషాంతి స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారిని కె.మాధవి భూసేకరణ అధికారులతో సమావేశం నిర్వహించి పలు పెండింగ్ అంశాలైన కోర్టు కేసులు కోల్పోతు న్న భూములు కట్టడాలకు సంబంధించి నిర్వాసితుల నుండి వచ్చిన అభ్యంతరాలు పరిష్కార స్థితిగతులపై క్షుణ్ణంగా అధికారులతో సమీక్షించి వివిధ సమస్యల పరిష్కా రానికి గడువులు విధించి ఆయా గడువుల నాటికి సమస్యలను పరిష్కరించాలని దిశా నిర్దేశం చేశా రు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కోనసీ మ ప్రాంత అభివృద్ధికి ప్రధానమైన జాతీయ రహదారి, రైల్వే లైన్ ఏర్పాటుకు స్థానిక ప్రజానీకం కూడా తమ వంతు సహకారం అందిం చి అభివృద్ధిలో భాగస్వా ములు కావాలని కోరారు. నిర్వాసితుల నుండి వచ్చిన అభ్యంతరాలను అధికారులు సామరస్య పూర్వక వాతావరణంలో శాంతియుతంగా చర్చించి పరిష్కరిస్తూ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా రైల్వే లైన్ భూసేకరణ ప్రక్రియ కొరకు బృందాల ను రెవెన్యూ, రైల్వే, సర్వే తదితర శాఖలతో నియ మించి సేకరించిన వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో నింపి సమ ర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారిని కె.మాధవి, భూసేకరణ సిబ్బంది ఏసుబాబు పాల్గొన్నారు.

# అస్సా గో ఇండస్ట్రీ సమస్య పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటు చేశాం


## తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

అస్సాగో ఇండస్ట్రీ సమస్య పరిష్కారం కోసం సమస్య పరిష్కార కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో పరిశ్రమలు, పర్యావరణ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గుమ్మళ్ళ దొడ్డి – అస్సాగో ఇథనాయిల్ ఇండస్ట్రీస్ ద్వారా ఉత్పన్నం అయిన సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక కమిటీ సారించి సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతోందనీ పేర్కొన్నారు. ఇందు కోసం సమన్వయ శాఖల అధికారులు, గ్రామస్తులు, అస్సాగో పరిశ్రమ ప్రతినిధులతో కూడి "సమస్య పరిష్కార కమిటీ" ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారుల కమిటి లో రెవిన్యూ , పరిశ్రమ లు, పర్యావరణ. తదితర శాఖల అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. కమిటి సభ్యులు పరిశ్రమలో కాలుష్య ప్రభావం, స్థానిక యువతకి ఉపాధి అవకాశాలు, గ్రామస్తులు పేర్కొన్న అభ్యంతరాలు పై అధ్యయనం చెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం అధికారులతో కూడిన బృందం క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో రాజమండ్రీ ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్ , ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్ బి ఎస్ శంకర రావు , ఇండస్ట్రీస్ ప్రమోషనల్ అధికారి ప్రదీప్ కుమార్ లు పాల్గొన్నారు.

# మరమత్తుల నేపద్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం!



ప్రజాభూమి, రామచంద్రపురం

శుక్రవారం ఉదయం 8. గంటలనుడి నుండి ఒంటి గంట వరకు ద్రాక్షారామం సెక్షన్లో లో 33 /11కె.వీ ద్రాక్షారామం సబ్ స్టేషన్ లో11కె.వి, వెల్లఫీడర్ ,11కె.వి ద్రాక్షారమ ఫీడర్11కె.వి హసన బాద ఫీడర్11కె.వి వెంకటాయపాలెం ఫీడర్ ,11కె.వి పిడబ్ల్యూఎస్ ఫీడర్ ,11కె.వి వెల్ల ఫీడర్ మరమ్మతులు నిమిత్తము విద్యుత్తుని నిలుపుదల చేయనున్నట్లు రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాలరావు తెలిపారు.వెల్ల సావరం, వెల్ల , తాటిపల్లి కాపవరం , దాక్షారామ టౌన్, వెంకటయ్యపాలెం అన్నయ్య పేట, వేగయ్యమపేట, వెల్ల సవరం, తాళ్లపాలెం, పెద్ద తాళ్లపాలెం, ఏరుపల్లి కాపవరం తాడేపల్లి ,ఆదివారపుపేట ,ఉండూరు, భ్రీమకోసంపాలెం, ఆయా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడినని, కావున వినియోగదారులు సహకరించాలని ఆయన ఈసందర్భంగా కోరారు.

# మున్సిపల్ సమావేశంలో నాలుగు అంశాలు ఆమోదం!

ప్రజాభూమి, రామచంద్రపురం

రామచంద్రపురం పురపాలక సంఘ అత్యవసర సమావేశంలో నాలుగు అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు .గురువారం పురపాలక సంఘం చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ అత్యవసర సమావేశంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన కొన్ని పనులకు సీఎం ఎఫ్ ఎస్ నందు పెండింగ్ ఉన్న కారణంగా వాటిని రద్దుచేసి తిరిగి చెల్లించేందుకు ఆమోదం తెలిపారు . ముందుగా సమావేశంలో ఇటీవల మృతి చెందిన 27వ వార్డు కౌన్సిలర్ కట్ట శ్రీరాములు మృతికి సభలో రెండు నిమిషాల పాటు సభ్యులు మౌనం పాటించారు. పట్నంలోని వార్డుల్లో అత్యవసరంగా చేపట్టవలసిన సిసి రోడ్లు డ్రైన్లు ఇతర అభివృద్ధి పనులు గాను సమావేశంలో ఆమోదం తెలిపారు .అనంతరం కొత్తగా మున్సిపాలిటీలో ఉద్యోగులుగా చేరిన ఉద్యోగుల పరిచయ కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో కమిషనర్ నాయుడు కౌన్సిలర్లు ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# ప్రతిరోజు ఇసుక రీచ్ ల నుంచి కనీసం 1000 మెట్రిక్ టన్నులు టన్నులు ఇసుకను త్రవ్వకం చేయాలి

## జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రతి రోజు ఇసుక రిచ్ ల నుంచి కనీసం వెయ్యి మెట్రిక్ టన్నుల ఇసుకను త్రవ్వకం చేసేలా బోట్స్ మ్యాన్ సొసైటి లకు లక్ష్యాలను నిర్దేశించి, ఇసుకను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు .గురువారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వినియోగదారునికి సక్రమంగా ఇసుకను అందుబాటులో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే డిసిల్టేషన్ పాయింట్స్ ను బోట్స్ మ్యాన్ సొసైటి లకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. చిన్న రీచేస్ నుంచి 1000 మెట్రిక్ టన్నులు, పెద్ద రేచేస్ నుంచి 2500 నుంచి 3 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను ప్రతి రోజు అందుబాటులో ఉంచేలా త్రవ్వకాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే తొలి దఫాలో 44 బోట్స్ మ్యాన్ సొసైటి లకు అనుమతులు ఇవ్వగా, రెండు దశలో మరో 74 సొసైటి లకి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. కొత్తగా గుర్తించిన 74 బోట్స్ మ్యాన్ సొసైటి లకి రిచ్ ల కేటాయింపు జరపాలన్నారు. జిల్లాలో గుర్తించినా 17 ఓపెన్ రీచ్ లలో నీటి నిలువలు ఉండడం వల్ల ఇంకా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని, వాటిలో 16 ఒపెన్ రీచ్ లకి డి ఎల్ ఎస్ సి అనుమతులు జారీ చేశామని అధికారులు తెలిపారు. అవి అందుబాటులోకి వస్తే 11 లక్షల 88 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులోనికి , రానున్న రెండు మూడు రోజుల్లో వాటి ద్వారా కార్యకలాపాలు నిర్వహించడం తో పాటు ఇసుక రీచ్ స్థాయి కి అనుగుణంగా త్రవ్వకాల కోసం లక్ష్యం నిర్దేశిస్తూ ఆదేశాలు జారీ చేస్తామన్నారు. జిల్లాలో ప్రస్తుతం తొమ్మిది డి సిల్టేషన్ పాయింట్స్ వాడపల్లి, ఔరంగబాద్ , ఔరంగబాద్-2 , ఏరినమ్మ , కొవ్వూరు , దొండగుంట రేవు, ధవళేశ్వరం రెండు పాయింట్స్, రాజమహేంద్రవరం అర్బన్ (కోటిలింగాల రేవు) లలో ఇసుక అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఆయా రీచ్ పాయింట్స్ సమీపంలోని సచివాలయం ద్వారా ఆఫ్ లైన్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఆయా సచివాలయంలో జారీ చేసే పర్మిట్ పత్రాలు, ట్రక్కు షీట్ అనుసరించి, రీచ్ లలోకి అనుమతించ నున్నట్లు కలక్టర్ పేర్కొన్నారు. ఏ రీచ్ ఏ సచివాలయం కు అనుసంధానం చేయ్యడం జరిగిందో ప్రముఖంగా ప్రదర్శించాలన్నారు. సీజ్ చేసిన, ఇసుక నిలవ ఉంచిన పాయింట్స్ లో అందుబాటులో ఉండే ఇసుకను ఆఫ్ లైన్ విధానంలో ప్రభుత్వ పనులకు జరిపే కేటాయింపు లకి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. వినియోగదారుడికి ఎటువంటి ఆటంకం లేకుండా ఆన్లైన్ లో సరఫరా పై దృష్టి పెట్టాల్సి ఉందని, సాంకేతిక పరమైన ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ప్రభుత్వ ప్రాధాన్యత ఇచ్చే ఇళ్ళ నిర్మాణం కోసం, పంచాయతీ రాజ్, ఆర్ఎంసి., ఆర్ అండ్ బి, విద్యుత్తు తదితర శాఖలకు అవసరమైన ఇసుక అందుబాటులో ఉంచాల్సి ఉంటుం దన్నారు. హౌసింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇళ్ళ నిర్మాణాలు పనులకి, విద్యుత్, త్రాగునీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ఆర్డీవో లు ప్రత్యేక పర్యవేక్షణా చేపట్టాలని ఆదేశించారు.

ఖరీఫ్ ధాన్యం సేకరణ కోసం బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లర్ల బ్లాక్ లిస్ట్ లో పెట్టడం జరుగుతుందని మిల్లర్ల కు తెలియ చేయాలన్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో బ్యాంకు గ్యారంటీ జమ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ కు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని కోరడం జరిగింది. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఆర్వో జి నరసింహులు, ఆర్డీవోలు ఆర్. కృష్ణ నాయక్, రాణి సుస్మిత, మైన్స్ ఏడి డి. ఫణి భూషణ్ రెడ్డి, ఎస్ ఈ ఇరిగేషన్ జి. శ్రీనివాస రావు, జిల్లా రవాణా అధికారి ఆర్ . సురేష్, ఎస్ ఈ విద్యుత్ కె. తిలక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కనీస ఇంగిత జ్ఞానం లేదా.....? మోరంపూడి ప్లై ఓవర్ బ్రిడ్జిపై వీధి లైట్లు లేవు..

**రోడ్డు మార్జిన్, రోడ్డు స్కట్స్ లేవు..**
**రాత్రి వేళ భారీ వాహనాలు వెళుతున్నాయి..**
**జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు..?**
**రిబ్బన్ కటింగ్ పై ఉత్సాహం తప్పిస్తే....ప్రమాదాలకు ఎవరు బాధ్యులు.....?**
**జాతీయ రహదారి పక్కన మద్యం దుకాణాలా?**
**వెంటనే తొలగించకుంటే కోర్టుకు వెళతాం**
**రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ హెచ్చరిక..**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

అధికారులు, ప్రస్తుత పాలకుల వ్యవహార తీరు చూస్తుంటే ప్రజల విలువైన ప్రాణాలతో ఆటలాడుకుంటున్నట్లు ఉందని రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం మోరంపూడి ప్లై ఓవర్ బ్రిడ్జిని మాజీ ఎంపీ భరత్, పలువురు వైఎస్సార్ సీపీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రిబ్బన్ కట్ చేయాలనే ఆతృత తప్పిస్తే..ప్లై ఓవర్ బ్రిడ్జిపై ప్రమాదాల నివారణకు అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. కనీస ఇంగిత జ్ఞానం కూడా లేదన్నారు. నగర వాసుల దశాబ్దాల కల ఈ 'ప్లై ఓవర్ బ్రిడ్జి' అన్నారు. పది పదిహేను సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంపీగా నేను మోరంపూడి ప్లై ఓవర్ బ్రిడ్జికి కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి, లోక్‌సభలో పదేపదే ప్రస్తావించి సాధించానన్నారు. తీరా నిర్మాణం పూర్తయ్యాక కొత్త పాలకులు వచ్చి రిబ్బన్ కట్ చేశారన్నారు. కట్ చేస్తే చేశారు.కనీసం ప్లై ఓవర్ బ్రిడ్జిపై లైటింగ్ ఏర్పాటు చేయలేదని, మలుపుల వద్ద రోడ్డు స్కట్స్, రోడ్డు మార్జిన్ తదితర కనీస ఏర్పాట్లు నేషనల్ హైవే అధికారులు చేయలేదన్నారు. ఇది విశాఖ- విజయవాడ జాతీయ రహదారికి మధ్యలో ఉన్న జంక్షన్ అని, ఇటుగా అనేక కార్లు, ట్రక్కులు, లారీలు, భారీ వాహనాలు, బస్సులు వెళు తుంటాయి..ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులకు లేదా అని మాజీ ఎంపీ భరత్ ప్రశ్నించారు. కనీసం ప్రస్తుత పాలకులైనా ఈ విషయాలపై ప్రశ్నించాలి కదా అన్నారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుంటే ఎలా అని మండిపడ్డారు. దురదృష్టవశాత్తు జరగరాని ప్రమాదం సంభవిస్తే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. జాతీయ రహదారి పీడీని ఇదే విషయంపై ప్రశ్నించినట్టు మాజీ ఎంపీ భరత్ తెలిపారు.

జాతీయ రహదారి పక్కన మద్యం దుకాణాలా.......?

జాతీయ రహదారి పక్కనే మద్యం దుకాణాల ఏర్పాటుకు అధికారులు ఎలా అనుమతిచ్చారో తెలియడం లేదని భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూల్స్ ఉన్నాయని నగర పాలక సంస్థ అధికారులు చెబుతున్నారని, ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. నగరంలోని జేఎన్ రోడ్డులో మద్యం దుకాణం పెట్టారని, దానిని అక్కడ నుండి వెంటనే తొలగించాలని భరత్ డిమాండు చేశారు. లేకుంటే కోర్టుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అలాగే జాతీయ రహదారి పక్కన మద్యం దుకాణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఏర్పాటు చేయడానికి వీల్లేదని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ స్పష్టం చేశారు.

# మహిళా జేఏసీ డివిజన్స్ కు కార్యవర్గం ఎన్నిక!

ప్రజాభూమి, రామచంద్రపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రామచంద్రపురం ఆఫీస్లో ఎపుడో జేఏసి అమరావతి మహిళా విభాగం రామచంద్రపురం, కొత్తపేట జేఏసీ మహిళా విభాగం రెండు డివిజన్లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దానిలో భాగంగా రామచంద్రపురం డివిజన్ కు సంబంధించి మహిళా జేఏసీ డివిజన్ చైర్ పర్సన్ గా లోడ ఝాన్సీ లక్ష్మీ కుమారి, అసోసియేట్ చైర్మన్ గా డి .చైతన్య కుమారి, కో చైర్మన్ గా కే విజయరేఖ, ఎం. బిందు, జనరల్ సెక్రెటరిగా జి. ఎల్ కుమారి, సెక్రటరీస్ గా లక్ష్మీలత, హరిచందన, ట్రెజరర్ గా పి పార్వతి లను ఎంపికయ్యారు.అనంతరం కొత్తపేట డివిజన్ చైర్ పర్సన్ గా పి నాగలక్ష్మి పద్మ, అసోసియేట్ చైర్మన్, ఎస్ గణికమ్మ, కో చైర్మన్గా డి మీనా, వి జగదీశ్వరి, జనరల్ సెక్రెటరీగా పివిఎల్ కుమారి, సెక్రటరీస్ గా భారతి వెంకట లలిత దేవి, జి. అసం బేబీ, ట్రెజరర్ కే లావణ్యలు ఎంపికయ్యారు .

ఈ సమావేశానికి ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర మహిళా విభాగం చైర్ పర్సన్ పి .లక్ష్మి సెక్రటరీ సునీత లు ముఖ్య అతిథులు గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీ జెఏసి ,ఏపీ ఆర్ ఎస్ సి జిల్లా చైర్మన్ డి. శ్రీనివాస్,ఏపీ జెఏసి మహిళా జిల్లా చైర్పర్సన్ సీ హెచ్ నాగ లక్ష్మమ్మ , జనరల్ సెక్రెటరీ లహరి , అదే విధంగా ఏపీ ఆర్ ఎస్ ఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, రామచంద్రపురం డివిజన్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాస్ , జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఎన్ వి ఎస్ భాస్కర్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పీఎస్ఆర్ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు ఇతర డిపార్ట్మెంట్ల మహిళా విభాగం సభ్యులు హాజరైయ్యారు.ఈసందర్భంగా

రాష్ట్ర జేఏసీ మహిళా చైర్మన్ పి లక్ష్మి మాట్లాడుతూ మహిళలు ప్రతి విభాగం లోనూ పురుషులుతో సమానంగా పని చేస్తున్నారని, అయినా కొన్ని చోట్ల వివక్షతను వేధింపులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.వెంటనే 12 వ %ూ=జ% పిఆర్సిని అమలు చేయాలనీ,ఈలోగా ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలి అని అన్నారు.ప్రభుత్వంలో ఖాళీలు ఎక్కువగా ఉన్న కారణంగా కాంటాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలనీ అన్నారు.కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వంలోకి తీసుకోవాలని, ఈలోపల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నీ వారికి అమలు చేయాలనీ ఈసంధర్బంగా డిమాండ్ చేసారు.అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు , మహిళ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరకు మహిళా ఉద్యోగుల విభాగంను ప్రతి జిల్లా నందు ఏర్పాటు చేసి,డివిజన్ స్థాయిలో కూడా బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలకు ఏ సమస్యలు వచ్చిన వెంటనే డివిజన్, జిల్లా కమిటీ దృష్టికి తేవాలని అన్నారు. కలెక్టర్ ఆఫీస్ లో మహిళా సమస్యలు సంబందించి షీబాక్స్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. జేఏసీ చైర్మన్ డి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సమావేశంలో మహిళా ఉద్యోగుల సమస్యలు నోట్ చేశామని, సమస్యలు పై డిపార్టుమెంటు హెడ్ లకు, కలెక్టర్ కి త్వరలో జిల్లా కమిటీ మెమోరాండం ఇస్తుందని అన్నారు.మహిళా ఉదోగులకు 180 రోజులు మేటర్నటి లీవ్స్ ను ఆన్ డ్యూటీగా పరిగణి స్తూ జివొ ని అమరావతి జేఏసీ బొప్పరాజు నాయకత్వంలో సాధించామని, మహిళా కమిటీలను కూడా మహిళ జేఏసీ రాష్ట్ర చైర్పర్సన్ పి. లక్ష్మి, సెక్రటరీ సమక్షంలో బలోపేతం అవుతోందని, మహిళా ఉద్యోగినుల సమస్యలు అన్నీ పరిష్కారం అవుతాయని తెలిపారు.

జిల్లా చైర్ పర్సన్ సిహెచ్ నాగ లక్ష్మమ్మ , జనరల్ సెక్రెటరీ లహరి,కొత్తగా ఎన్నిక అయిన డివిజన్ కమిటీలకు అభినందనలు తెలిపారు. తమ సహకారం పూర్తిగా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కో చైర్ పర్సన్ శారద, అనురాధ, సెక్రటరీలు సుజాత, పద్మావతి,ప్రియాంక, శైలజ పాల్గొని ప్రసంగించారు.ఏఐటియుసి నాయకులు నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ 92 రోజులు జేఏసీ చేసిన ఉద్యమంలో ఏఐటియుసి ముఖ్యపాత్ర పోషించి మద్దతు ఇచ్చామని, భవిష్యత్ లో కూడా ఉద్యోగుల ఉద్యమలకు సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారుఈ సమావేశంలో అన్నీ డిపార్టుమెంటుల మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.

# కళాశాలల వద్ద నిఘా పటిష్టం!

## రామచంద్రపురం సిఐ అశోక్ కూమార్.

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణం పరిధిలో అన్ని కళాశాలల వద్ద పాఠశాలల వద్ద పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు రామచంద్రపురం సిఐ కడియాల అశోక్ కుమార్ తెలిపారు ఈమేరకు గురువారం రామచంద్రాపురంలో ఉన్నతాధికారులు ఉత్తర్వులు మేరకు పటిష్ట నిఘా ఏర్పాటు చేసి నిబంధనలకు విరుద్ధంగా ముగ్గురు నలుగురు యువకులు ఒకే వాహనంపై వేగంగా తిరగటం ఈవ్ టీజింగ్ పాల్పడడం వంటి నేరాలకు పాల్పడుతున్న యువకులపై మ్యాప్టి పోలీసులు నిగావుంచి ఆ యువకులను వాహనాలను స్వాధీనం చేసుకున్నారు .గురువారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కడియాల అశోక్ కుమార్ ,కే గంగవరం ఎస్సై జానీ భాష ,ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్ , రామచంద్రపురం ఏఎస్ఐ ఆచారి, పోలీసు సిబ్బందితో ఆయా యువకులను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు . ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఆయువకుల తల్లిదండ్రులు కూడా కౌన్సిలింగ్ ఇస్తామని సరియైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు . వీరి కారణంగా పట్నంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడి పలువురు ప్రమాదాల బారిన పడి గాయాలు పాలవుతున్నారని అన్నారు .కళాశాల సమయం ముగిసిన వెంటనే ఎవరి ఇళ్లకు వాళ్లు వెళ్లిపోవాలని అన్నారు. అలా కాని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని ఈసంధర్భంగా సిఐ హెచ్చరించారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ పుట్టినరోజు పరిష్కరించుకొని పేదలకు అన్నదానం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం. వాసవి క్లబ్స్ గ్రూపు విజన్ క్లబ్, వాసవి క్లబ్, వనిత క్లబ్) వారు, మన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సెక్రటరి: డాక్టర్ : హెచ్.యస్. నాగభూషణ పుట్టినరోజు సందర్భముగా,నెహ్రూ బజార్ సాయిబాబా మందిరము నందు బీదలకు అన్నదాన కార్యక్రమము నిర్వహించడమైనది,ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్స్ : చినమనగొండ శివ కుమార్, గార్లపాటి రామకృష్ణ, ట్రెజరర్స్: లింగం పూర్ణచంద్రరావు, పాదర్తి హరి, పడుచూరి ధనలక్ష్మి, రీజియన్ చైర్ పర్సన్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, విజన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, వాసవియన్ అచ్యుత లక్ష్మీనారాయణ, మరి కొంతమంది వాసవియన్లు, సాయిబాబా మందిర కమిటీ వారు పాల్గొనడము జరిగినది.

# కార్మిక రత్న జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కందుల రోహిత్ రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపూర్ విద్యుత్ ఆఫీసు ఆవరణలో స్వర్గీయ కార్మికరత్న శ్రీమాన్ ఎస్ ఏ ఎస్ కామేశ్వరరావు జయంతిని పురస్కరించుకుని విద్యుత్ కార్మికులు పాల్గొని వారు చేసిన ప్రాణ తాగాన్ని స్మరిం చుకుని వారి కాంస్య విగ్రహానికి పూలమాలలతో అలంకారుంచారు. ఈ కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీయువనాయకులు కందుల రోహిత్ రెడ్డి అతిధిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విద్యుత్ సంఘాల సీనియర్ నాయకులు తాడిపత్రి చంద్రశేఖర్ రెడ్డి మరియు ఎం రామారావు కందుల వెంకట రమణారెడ్డి,జోసఫ్, కనిగిరి వేణు గోపాల్ పాల్గొని నివాళులు అర్పించారు

# భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం ఇటీవల ఎస్వీకేపి కాలేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన మార్కాపురం 35వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త అయిన కూరపాటి రాజశేఖర్ (శామ్యూల్) కుటుంబానికి మార్కాపురం పట్టణానికి చెందిన హైదరాబాద్ లోని పలు సంస్థల అధిపతి అయిన సంతోష్ మూడుమాల తరపున ఆ సంస్థ ప్రతినిధి శ్యాంకుమార్ లక్ష రూపా యలను అందచేశారు. గురువారం జరిగిన శామ్యూల్ సంస్మరణ సభలో లక్ష రూపాయల పోస్ట్ ఆఫీస్ ఫిక్స్ డిపాజిట్ బాండ్లను మృతుడి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి శ్యాం కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాద మృతుడి కుటుంబ సహాయార్థం స్థానిక శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ ఆర్థిక సహాయం భాదిత కుటుంబానికి అంద చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జెస్సీ బాబు, ఫ్రాంక్లిన్ నందిగం, వినయ్ దారివేముల, పాస్టర్ ఆంద్రూస్,జాన్ డేవిడ్, నాగరాజు బందెల, ఏసేబు,మిత్రులు, బంధువులు నివాళులు అర్పించారు.

# మెప్మా ఆధ్వర్యంలో దేశీయ ఉత్పత్తులు లను పరిశీలించిన కందుల


ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘ సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులు వస్త్ర ఆభరణ ఆహా కథ నాలుగు రకాల ఉత్పత్తులను మార్కాపురం పట్టణంలో 24 10 2024 నుండి 25 10 2024 వరకు మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్న మహిళా మార్ట్ పక్కన మెప్మా అర్బన్ మార్కెట్ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవనీయులు కందుల రామిరెడ్డి హాజరైనారు ఈ కార్యక్రమంలో గౌరవనీయులు కందుల రామిరెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయ సంఘ సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులు బాగున్నాయని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టినటువంటి స్వయం సహాయక సంఘాలు ఇంకాబలపడాలనిఇంకాఉత్పత్తులు మార్కెటింగ్. సదుపాయాలు మెరుగుపరచు కోవాల్సిన అవసరం ఉందని మహిళా మార్ట్ లో కూడా ప్రాఫిట్ రావాలంటే సిటీస్లో పర్చేజ్ చేసి మార్కాపురం మహిళా మార్ట్ లో సేల్ చేస్తే మెరుగైన లాభాలు వస్తాయని సూచించడం జరిగింది. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మార్కాపురం పట్టణంలో స్వయం సహాయ సంఘాల సభ్యులు తయారు చేసినటువంటి ఉత్పత్తులు బాగున్నా యని అల్లికలు బుట్టలు బాగున్నాయని అటువంటి అల్లికలు ఇప్పుడు మళ్లీ కొత్తగా వస్తున్నాయని ఇవి బాగున్నాయని వీటికి కూడామార్కెట్సదుపాయాలు మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని కమిషనర్ తెలియపరచడం జరిగింది. అర్బన్ మార్కెట్లో ఈ నాలుగు రకాల ఉత్పత్తులకు సంబంధించి రోల్డ్ గోల్డ్ వస్త్రా వ్యాపారం చేతి అల్లికలు బుట్టలు వస్త్ర వ్యాపారానికి మహిళలకు సంబంధించిన వస్తువులు బొమ్మలు కుండలు, మొదలగు రకాలైనటువంటి వస్తువులు తయారుచేయడం ఇవన్నీ కూడా ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి టి ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు డి.రమణమ్మ అదే విధంగా మెప్మా సీ.ఎం. ఎం. కే . ఏలీషా బాబు ,కౌన్సిలర్ నాలి కొండయ్య , సి .ఓ .లు కటాక్షం ,సుభాని, డీ.ఈ.ఓ రెహమాన్, ఆర్పీలు, స్వయం సహాయ సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

# జనసేన ఇంచార్జ్ ఇమ్మడి నీ మర్యాద పూర్వకం గా కలిసిన ఎం ఎన్ రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశినాథ్ నివాసంలో మాజీ డి.ఆర్.యు.సి.సి మెంబర్ సినీ నటుడుఎమ్.ఎన్.రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి దుష్యాలువతో ఘనంగా సన్మానించారు.ఈ మధ్యకాలంలో మంత్రివర్యులు మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో జాయిన్ అయిన సందర్భంగా జిల్లాలో.బాలినేని అభిమానిగా పిలవబడే ఎంఎన్రెడ్డి కలవడం ప్రాధాన్యతను సంచరించుకుంది. ఈ సందర్భంగా వారి ఇరువురి మధ్య నియోజకవర్గం లోని పలు అంశాలపై మాట్లాడుకున్నారు. కలిసిన వారిలో ఎంఎన్ రెడ్డి తో పాటు ,అన్వర్, మోతుకూరి నాగేశ్వర్ రెడ్డి, కళ్ళు గురవయ్య, దుర్గా, ఉన్నారు

# ఇళ్ల నిర్మాణాలలో అవినీతికి పాల్పడిన వారిని వదిలేది లేదు

**-అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్లు అందాలి**
**-వారికి శాశ్వత పరిష్కారం చూపించలేమా..? పరిటాల సునీత**
**-హౌసింగ్ అధికారులతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సమావేశం**
**-కొడిమి జర్నలిస్ట్ కాలనీలో ఏర్పడిన వివాదంపై ఎమ్మెల్యే సునీత ఆరా**

ప్రజాభూమి రాప్తాడు



పేదల ఇళ్ల నిర్మాణాల పేరుతో గత ఐదేళ్లలో అవినీతికి పాల్పడిన వారిని వదిలేది లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గురువారం రాప్తాడు ఎంపిడిఓ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ అధికారులు తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గృహనిర్మాణ స్థితిగతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్ ఎంత వరకు జరిగింది, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-బి.ఎల్.సి. హౌసింగ్ కార్యక్రమం గురించి ఆరా తీశారు. ఎన్టీఆర్ హౌసింగ్ కింద 2016 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్ లో సర్వే చేయటం, 2021 నుంచి 2024 వరకు మంజూరై పూర్తయినవి, ఇంకా పనులు జరుగుతున్నవి, మొదలుకానివి వాటి గురించి వివరాలు అడిగారు. గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో జరిగిన దోపిడీ గురించి ప్రధానంగా ప్రస్తావించారు. ఆలమూరు, రాచానపల్లి కాలనీలలో రాక్రీట్ సంస్థ ఇళ్లు నిర్మించేలా అనుమతులు ఇచ్చారని.. కానీ ప్రకాష్ రెడ్డికి చెందిన ఆ సంస్థ అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడిందన్నారు. దీనిపై విజిలెన్స్ విచారణ జరుగుతోందన్నారు. అనంతపురం శివారు కాలనీలలో ఇళు లేని పేదలకు కాకుండా కార్లలో వచ్చే వారికి, వైకాపా నాయకులు, కార్యకర్తలకు, బినామీలకు ఇళ్లు ఇచ్చారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ప్రతి గ్రామంలో, కాలనీలో, ఇళ్లు పొందిన లబ్దిదారులలో చాలామంది వాటిని3 అమ్ముకున్నారని మొత్తం అన్ని అంశాల మీద సమగ్రంగా విచారణ చేయాలని అధికారులకు ఆదేశించారు. మరోవైపు పండమేరు వంక, నడిమివంకలో పట్టాలు లేకుండా ఇళ్లు నిర్మించుకున్న వారి పరిస్థితి ఏంటి...? వారికి సహాయం చేయడానికి ఇతర మార్గాలు ఉన్నాయా? పండమేరు వంక సరిహద్దులు గుర్తించే అవకాశం ఉందా? లే అవుట్లో లబ్దిదారులకు ఎంత స్థలం కేటాయించారు వంటి అంశాల గురించి అధికారులతో చర్చించారు. భారీ వర్షాలు వచ్చిన ప్రతిసారి.. వీరు నష్టపోతున్నారని వీరికి కచ్చితంగా శాశ్వత పరిష్కారం చూపే విధంగా హౌసింగ్, రెవెన్యూ అధికారులు చొరవ చూపాలన్నారు. అసలు ఇలాంటి చోట ఎవరు పట్టాలిచ్చారు... ఇక్కడ స్థలాలు విక్రయాలు చేసింది ఎవరు అన్న అంశాలపై కూడా విచారణ చేయాలన్నారు. ఇందులో ఎవరు ఉన్నా ఉపేక్షించకుండా చర్యలు తీసుకునే విధంగా.. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు..

-కొడిమి జర్నలిస్ట్ కాలనీలో జరుగుతున్న వివాదంపై విచారణ చేయండి

ఈ సమావేశంలో కొడిమి జర్నలిస్ట్ కాలనీకి సంబంధించిన అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఇక్కడ ఎంతమందికి పట్టాలిచ్చారు...? ఎంతమంది నివాసంలో ఉన్నారు..? ఇళ్లు నిర్మించుకుంటున్న వారు ఎవరు..? ఇందులో జర్నలిస్టులు ఎంతమంది...? వంటి సమగ్రమైన వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారుల ప్రమేయం కూడా లేకుండా ఇళ్ల పట్టాలు ఇస్తామని ఇతరులు ప్రకటించడం ఏంటని, అలాగే ఇళ్ల నిర్మాణాలు జరగడం ఏంటని ప్రశ్నించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలతో పాటు ఇళ్ల నిర్మాణాలు జరిగే అవకాశాలను చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాకే తిరుపాల్ ,ఎంపీడీవో విజయలక్ష్మి తాసిల్దార్ విజయ్ కుమారి మండల కన్వీనర్లు హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



స్థానిక ఎన్.ఎస్. పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పోలీస్ సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. సైబర్ నేరాలని అరికట్టడంలో యువత పాత్ర, వాతావరణ పరిరక్షణలో పోలీసులు ఎదుర్కొనే సవాళ్లు అనే అంశాలపై నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో పలు విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను పట్టణ సీఐ రాజగోపాల్ నాయుడు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి పర్యవేక్షించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానంలో నిలిచిన విజేతలకు త్వరలో జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. కాగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, హిందీ విభాగపు సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛతహి సేవలో భాగంగా ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశాల మధ్య సమన్వయం, ప్రపంచశాంతి సృష్టించడంలో ఐక్యరాజ్యసమితి పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. యశోదా దేవి, డా. సరస్వతి, ఎన్ ఎస్ ఎస్ పి ఓ రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, అధ్యాపకులు గోపాల్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**-అధైర్య పడకండి అండగా ఉంటాం -తెదేపా ఇంచార్జ్ ధర్మవరపు మురళి**

ప్రజాభూమి, రాప్తాడు



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని ప్రసన్న పల్లి పంచాయతీలో ఉన్న కళాకారుల కాలనీ దండోరా కాలనీ వర్షపు నీటితో పూర్తిగా మునిగిపోయి ఇబ్బంది ఎదుర్కొం టున్న దండోరా కాలనీవాసులకు మేము అండగా ఉన్నామంటూ తెదేపా ఇన్చార్జ్ మురళి , స్థానిక తెదేపా నాయకులు కాలనీవాసులకు గురువారం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే వరద ముంపు ప్రభావిత ప్రాంతా లకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసి ల్దార్ విజయ కుమారి , మండల కన్వీనర్ పంపు కొండప్ప , ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివా సులు ఉప్పర శ్రీనివాసులు, సర్పంచ్ శశికళ , శిక్షావలి తేజప్ప నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అనుమానాస్పద ప్రాంతాల్లో కూంబింగ్

## 14 ఎర్రచందనం దుంగలు స్వాధీనం- ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్ ఒకరు పరార్

## స్మగ్లర్లకు స్థానికులు సహకరించవద్దు - కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్

ప్రజా భూమి ఒంటిమిట్ట:

సిద్దవటం రేంజ్ లోని గొల్లపల్లి బీటులోని అనుమానాస్పద ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహించి 14 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకొని ముగ్గురు స్మగ్లర్లను అరెస్ట్ చేసినట్లు డిఎఫ్ఓ వినీత్ కుమార్ తెలిపారు. సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ గొల్లపల్లి బీటులోని అనుమానాస్పద ప్రాంతమైన సాలుపెంట ప్రదేశంలో అటవీశాఖ సిబ్బంది కూంబింగ్ నిర్వహిస్తుండగా స్మగ్లర్లు 14 ఎర్రచందనం దుంగలు మోసుకొని వెళ్తున్నారన్నారు. అటవీశాఖ సిబ్బంది దాడులు నిర్వహించి చాపాడు మండలానికి చెందిన హబీబుల్లా, తమిళనాడుకు చెందిన గోపి, తీర్థగిరి ని అరెస్ట్ చేశారని, చాపాడు మండలానికి చెందిన జాకీర్ అనే వ్యక్తి పరారయ్యాడన్నారు. పట్టుబడిన స్మగ్లర్ల వద్ద నుంచి 14 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకుని అటవీశాఖ కార్యాలయానికి తీసుకొని రావడం జరిగిందన్నారు. పట్టుబడిన దుంగల బరువు 384 కేజీలు బరువు ఉంటాయని సుమారు రూ. 1 లక్ష 6 వేల 686 వందలు విలువ చేస్తాయన్నారు. ప్రపంచంలోనే అత్యంత విలువైన ఎర్రచందనం ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా స్థానికులు స్మగ్లర్లకు సహకరించవద్దని తెలిపారు. అటవీ సంపద పరిరక్షణకు స్థానికులు అటవీశాఖ అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డిఎఫ్ఓ స్వామి వివేకానంద,రేంజర్ కళావతి, డిప్యూటీ రేంజర్ ఓబులేసు, సెక్షన్ అధికారి సురేష్ బాబు, ఫారెస్ట్ బీటు అధికారులు మధు,విశ్వనాథ్, పెంచల్ రెడ్డి అసిస్టెంట్ బీటు అధికారులు హైమావతి, ప్రొటెక్షన్ వాచర్లు,స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎస్ శతాజయంతోత్సవాలను విజయవంతం చేయండి

ప్రజాభూమి, ముదిగుబ్బ



ఈనెల 27న ఆదివారం ముదిగుబ్బలో నిర్వహించే ఆర్ఎస్ఎస్ శత జయంతో త్సవా లను విజయవంతం చేయాలని గురువారం ఆర్ఎస్ఎస్ ముదిగుబ్బ శాఖ పిలుపునిచ్చింది. స్థానిక శివాలయంలో జరిగిన శాఖ సమావేశంలో అనంతపురం విభాగ సంఘ సంచాలక్ హిమాకర్, విభాగ ప్రచార లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరుకాగా ఖండసేవ ప్రముఖ ప్రకాష్ గుప్తా, సోమల ప్రకాష్, ప్రసాద్ గౌడ్, అశోక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం పతసంచాలనంతో వాసవి కళ్యాణ మండపం వరకువెళ్లి అక్కడ జరిగే బహిరంగ సమావేశంతో ముగుస్తుందని కార్యక్రమానికి హిందూ బంధువులు అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

**-ఆలయ కమిటీల్లో చోటు కల్పించడం పట్ల నాయీ బ్రాహ్మణుల హర్షం**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం దేవాలయ కమిటీల్లో నాయీ బ్రాహ్మణులకు ప్రత్యేకంగా చోటు కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం పట్ల గురువారం నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి అంబేద్కర్ సర్కిల్ లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణల చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, ఊటపై ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చేలా దేవాలయ కమిటీల్లో ఒక స్థానాన్ని కేటాయించడం అభినందనీయమన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షులు డి రమేష్ కుమార్ మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి ఒక్కకూటమి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుంద న్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులను పంపిణీ

**పంపిణీ చేసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి**

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు గురువారం టిడిపి కార్యాలయంలో పులివెందుల టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధిని పక్కన పెట్టి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం జరిగింద న్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల విషయం లో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటు వెంటనే లబ్ధిదారు లకు అందజేయడం జరుగుతుంది అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా, బాధిత నిరుపేద కుటుంబాలకు సంజీవిని అని కొనియాడారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ కాపు సంఘం తరపున కాపులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం జాతీయ కాపు సంఘం కర్త మురళీకృష్ణ నాయుడు జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకులు మరియు అధ్యక్షుడు ఆదేశాల మేరకు జగ్గయ్య చెరువు నందు జాతీయ కాపు సంఘ పిఠాపురం మండల ప్రెసిడెంట్ ఆకుల దుర్గ మాట్లాడుతూ జాతీయ కాపు సంఘం తరపున కాపు కులస్తులకు సరైన సమన్యాయం జరగట్లేదని 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని దానికోసమే జాతీయ కాపు సంఘం పోరాడుతుందని అలాగే పిఠాపురం పట్టణంలో కాపులకు కళ్యాణ మండపం లెక్కించాలని నిర్మించాలని ఆర్థికంగా వెనుకబడిన వారికి సరైన గుర్తింపు కల్పించాలని తమకంటూ కనీసం గుర్తింపు ఉండాలని ఎలక్షన్ టైం లో మాత్రమే మేము గుర్తుకొస్తున్నామని తర్వాత మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేదని బాధని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా జాతీయ కాపు సంఘం పలువురు నాయకులు మాట్లాడుతూ కాపులకు రిజర్వేషన్ లేక కష్టపడి చదివిన సరైన గుర్తింపు లేక ఆర్థికంగాను మానసికంగానూ మేము సర్వం కోల్పోతున్నామని ఇప్పటికైనా ఎన్డిఎ ప్రభుత్వం మాకంటూ గుర్తింపు ఇవ్వాలని 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని అలాగని మిగతా కులలవారిని వారిని తక్కువ చేస్తాలేదని, మాకంటూ న్యాయం చేయమని కోరుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి వెళ్లాయి అయినా మా బ్రతుకులలో ఎటువంటి మార్పు లేదని ఎప్పటికైనా జనసేన పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ కాపుల కోసం పట్టించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మేము తెలుపుకునేది ఒకటేనని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ మరియు ప్రధానమంత్రికి తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వై. భానుమతి పిఠాపురం జాతీయ కాపు సంఘ టౌన్ ప్రెసిడెంట్, పిఠాపురం మరియు మూడు మండలల ప్రెసిడెంట్ ఆకుల దుర్గ, ఎ.సత్య, ఎ.చంటమ్మ, యండ్ల ప్రభాకరరాభి బిజెపికి కాకినాడ జిల్లా ధార్మిక మండల సభ్యులు, కాకర బాబుజి కాకినాడ క్వారీ లారీ జిల్లా సెక్రెటరీ, వై.కామేశ్వరరావు, వై.తేజ, పై రమాదేవి, రజిని, లక్ష్మి, జి.నానాజీ, జి.నాగు, జి.సంతోష్, జీ.రమేష్ జాతీయ కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగునికి ట్రై సైకిల్ అందించిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన పెనగంటి నాగేశ్వరరావు గారికి కాకినాడ రోటరీ క్లబ్ మరియు జనసేన నాయకులు ఎల్లపు దొరబాబు గారు సంయుక్తంగా సమకూర్చిన ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారి చేతులమీదుగా ఈరోజు ఇవ్వడం జరిగింది. ఎల్లపు దొరబాబు గారు మాట్లాడుతూ కిర్లంపూడి లో పదిమంది వికలాంగులకు రోటరీ క్లబ్ వారి సహాయంతో ఎలక్ట్రికల్ సైకిల్స్ తీసుకురావడం జరిగిందని అందులో భాగంగా ఈరోజు పెనగంటి నాగేశ్వరరావుకి సైకిల్ అందించడం జరిగింది మిగతా తొమ్మిది సైకిళ్లు త్వరలో అందిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లపు దొరబాబు, ముద్రా సహదేవుడు, ఇతర నాయకులు పాల్గొన్నారు

## ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి ఎంపీడీవో

ప్రజాభూమి ముద్దనూరు



మండల పరిధిలో ప్రజలు ఆధార్ సంబంధిత సవరణలకు అవస్థలు పడుతున్నారు ఈ విషయం తెలుసుకున్న ఎంపీడీవో ముకుంద రెడ్డి గత నాలుగు రోజుల నుండి మండలములోని ప్రతి సచివాలయంలో రెండు రోజులు చొప్పున ఆధార్ కార్డు సవరణల ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గురువారం యామవరం గ్రామ సచివాలయంలో ఏర్పాటుచేసిన ఆధార్ ప్రత్యేక క్యాంపును పరిశీలించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఓపిఆర్డి వీరభద్ర, కార్యదర్శి విద్యాసాగర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పశు గణాంకాల సర్వే ప్రారంభం

### పులివెందుల డివిజన్ పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కే మంగేశ్వర రావు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గ పరిధిలో పులివెందుల పశుసంవర్ధక శాఖ డివిజన్ పరిధిలో ఈనెల 25వ తేదీ నుంచి 2025 ఫిబ్రవరి 28వ తేదీ వరకు దాదాపు నాలుగు నెలల పాటు పశు గణాంకాల సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పులివెందుల డివిజన్ పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె . మంగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల డివిజన్ పరిధిలోని రైతులు, పశువుల యజమానులు తమ ఇళ్ల వద్దకు వచ్చే ఎన్యుమరేటర్లకు తమ పశువులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అలాగే పశుసంవర్ధక శాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని మొదలు పెడుతున్నామన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఈ కార్యక్రమాన్ని చేపడతారని ప్రస్తుతం 21వ పశుగణాంకల సర్వే ప్రారంభమవుతుందని తెలిపారు. వీటి ఆధారంగా ప్రభుత్వం నుంచి ప్రస్తుత పశుసంవర్ధక శాఖకు, పశువుల అభివృద్ధికి నిధులు మంజూరు అవుతాయన్నారు .వివిధ పథ కాలు రూపొందించడానికి, ప్రణాళికలు తయారు చేయడానికి చాలా అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు. అంతేకాక పశువుల సంరక్షణకు ప్రభుత్వం ఏమేం చేయాలో తగిన చర్యలు తీసు కుంటుంది అన్నారు. కావున రైతులు పశువుల యజమానులు తమ ఇంటి వద్దకు వచ్చే పశుసం వర్ధక శాఖ సిబ్బందికి పూర్తి సమాచారాన్ని అంద జేసి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పులివెం దుల పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శివ ప్రసాద్ పాల్గొన్నారు.

## సహజ సిద్ద వ్యవసాయం తో పంటలు సాగు చేయాలి

### పొలం పిలుస్తుంది లో వ్యవసాయ అధికారులు, ఏ డి ఏ . ఏ.ఓ

ప్రజా భూమి ముద్దనూరు




ప్రతి రైతు సహజ సిద్ధమైన వ్యవసాయం చేయాలని శెట్టివారిపల్లెలోని పొలంబడి కార్యక్రమంలో ఏడి వెంకటసుబ్బయ్య, ఏవో వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ మాటా డుతూ కంది పంట లో సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు వివరించారు. అలాగే పురుగుమందుల వాడకం తగ్గించి సహజ సిద్దం పద్దతులను పంటలను పండించాలన్నారు. కంది పంట లో రసం పీల్చే పురుగుల నివారణకు గాను వేప నూనె 1500 పిపియం.5 యమ్.యల్. లేదా మోనో క్రోటో పాస్ 1.6.యమ్.యల్. లేదా అసిఫెట్ 1.5 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే కంది పంటలో ఎకరానికి 6 చొప్పున పక్షి స్థావరాలు ఏర్పాటు చేసుకుంటే పురుగు బారి నుండి పక్షులు కాపాడుతాయని తెలిపారు. అలాగే రైతులు ఎప్పటికప్పుడు సిఫారసు చేసిన మేరకే ఎరువులు మరియు క్రిమిసంహారక మందులు వాడుకొని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందాలని తెలిపారు. సహజ సిద్ద పద్దతుల ను ఉపయోగించి సేంద్రియ పద్దతులను అనుసరించి పంటలను సాగు చేస్తే మంచి నాణ్యమైన ఉత్పత్తులు మరియు దిగుబడులు పొందవచ్చును అని అన్నారు. అనంతరం రభి లో సాగు చేసే ప్రతి పంటకు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలని తెలిపారు. బీజా మృతం తో విత్తన శుద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు యమ్.రాధ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రామ సుధ, గ్రామ నాయకులు ఉల్లి.లక్ష్మీ నారాయణ, రైతులు పుల్లారెడ్డి, కోఠి రెడ్డి, కిరణ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## అందరి భాగస్వామ్యంతో అభివృద్ధికి అడుగులు...

**గత ప్రభుత్వం చేసిన దుశ్చర్యతో గ్రామాలలో సమస్యలు పాగా...**

**వినూత్న రీతిలో మీడియా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులతో పూజలు...**

**అందరూ కలిసి అభివృద్ధి సాధిద్దాం ఎంయల్ఏ పులివర్తి నాని**

ప్రజా భూమి,చంద్రగిరి,



చంద్రగిరి నియోజకవర్గంలో అందరి భాగస్వామ్యంతో అడుగులు అభివృద్ధివైపు వేస్తున్నామని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాల"లో భాగంగా చంద్రగిరి మండలంలోని రాయల పురం, చంద్రగిరి పట్టణంలోని శ్రీకృష్ణ మందిరం, భీమవరం వద్ద గల చిన్న రామాపురం గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. చంద్రగిరి పట్టణంలో భారతీ నగర్ శ్రీకృష్ణ మందిరం వద్ద సిమెంటు సైడు కాలవలు, సిమెంట్ రోడ్లు వీటితోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే నాని కార్యకర్తలు, మీడియా ప్రతినిధుల చేతుల మీదుగా టెంకాయలు కొట్టించి పూజలు చేయించి గురువారం ప్రారంభోత్సవం చేశారు. గ్రామాలలో ఏర్పాటుచేసిన సభలలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులలో అందర్నీ భాగస్వామ్యులు చేయటం ఎంతో శుభ పరిణామం అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిలో మీడియా సోదరులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ నేపథ్యంలోనే చంద్రగిరి నియోజకవర్గ ఈటీవీ రిపోర్టర్ పుష్పాల రవి కిషోర్ తో కొబ్బరికాయ కొట్టించి పూజలు చేయించారు. సమస్యలు ఉన్నచోట తాను ఉంటానని వెంటనే పరిష్కారానికి మార్గాలు చూపుతానన్నారు. నాయకులు అధికారులు చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రమంతా పూర్తిగా వెనకబడడంతో అన్ని సమస్యలను అధిగమించి అభివృద్ధి సంక్షేమం కొనసాగించడానికి పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కష్టపడి పనిచేస్తున్నట్లు తెలిపారు. వారి కష్టానికి మనం కూడా తోడు కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి పూర్తిగా స్వార్థపూరిత వ్యక్తిగత ఆస్తుల పెంపకానికి పనిచేశారని ప్రజల సంక్షేమం పూర్తిగా గాలికి వదిలేసారని దుయ్యబట్టారు. ప్రజలను మభ్య పెట్టడంలో మాజీ ఎమ్మెల్యే సిద్ధహస్తుడని విమర్శించారు. తాను ప్రజా సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో కృషి చేస్తున్నట్లు వివరించారు. అతి తక్కువ కాలంలోనే పలు అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వందని చెప్పారు. యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ అండ దండలతో నియోజకవర్గంలో తిరుగులేని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, మహిళలు, యువత, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరాటం...!

**కలతలు లేని జీవిత సాఫల్యానికి అడుగులు...**

**ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు...**

**సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును బాధితులకి అందిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని**

ప్రజా భూమి,చంద్రగిరి:



ప్రజా సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిక్షణం ఆరాటపడుతున్నారని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి మండలం, గంగుడిపల్లిలో ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరి చికిత్స పొందిన బోడి రెడ్డి నిరంజన్ రెడ్డి కి ఆసుపత్రి వైద్య ఖర్చులకు గాను ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కింద 89,345 రూపాయల చెక్కును ఎమ్మెల్యే నాని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలతలు లేని జీవిత సాఫల్యానికి కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్నది అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య సంరక్షణకు అన్ని విధాల ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని వివరించారు. పేదవారికి ఆరోగ్య సంరక్షణ కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పెద్ద మొత్తాలలో ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు. పేదలు కూడా నాణ్యమైన వైద్య సౌకర్యాలను పొందాలని తాము ఎప్పుడు కోరుకుంటున్నట్లు తెలియజేశారు. వైద్యం కోసం చేసిన ఖర్చులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉదారంగా అందిస్తున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్యం కోసమే కూటమి ప్రభుత్వం పరితపిస్తున్నదన్నారు.

## ఎస్పీ ఆదేశాలతో మట్కాపై ఉక్కుపాదం

ప్రజాభూమి, తాడిపత్రి:



జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో తాడిపత్రి అర్బన్ పోలీసులు పట్టణంలో మట్కాపై ఉక్కుపాదం మోపారు. తాడిపత్రి పట్టణంలోని నందలపాడు ఏరియాలో మట్కా నిర్వహిస్తున్నారని సమాచారం అందడంతో అర్బన్ సి.ఐ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడి లో చుక్కలూరు చాంద్ భాష అను మట్కా నిర్వాహకున్ని అరెస్టు చేసి .అతని వద్ద నుండీ రూ.3 లక్షలు స్వాధీనం చేసుకొని, అతనిపై కేసు నమోదు చేశారు.

## సకాలంలో స్పందించి భారీ నష్టాన్ని అరికట్టాం

**- ప్రజలు, అధికారులు, మీడియా భాగస్వామ్యంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాం**

**- పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



జిల్లాలో అనుకోకుండా వచ్చిన వరదలతో ప్రాణం నష్టాన్ని నివారించామని, సకాలంలో స్పందించి భారీ నష్టం జరగకుండా అరికట్టామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. అన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సాయంత్రం ఆకస్మిక వరదలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు రోజుల క్రితం పైనున్న పరివాహక ప్రాంతాల్లో, కొద్ది రోజులుగా కర్ణాటకలో భారీ వర్షాలు రావడం, శ్రీ సత్యసాయి జిల్లాలో కూడా ఈనెల 16, 17 వ తేదీలలో భారీ వర్షం రావడంతో మొత్తం పైన ఉన్న ప్రాంతాలు పూర్తిగా సంతృప్త స్థాయిలో నిండి ఉండడంతో, అనుకోకుండా మూడు గంటల్లో అంచనా వేయలేని వర్షపాతం కురవడం వల్ల, పైన ఉన్న పావగడ, కనగానపల్లి, రాప్తాడు నుంచి పండమేరు వంక ద్వారా అనంతసాగరం, బుక్కరాయసముద్రం చెరువుకు వరద నీరు చేరుకుందన్నారు. కనగానపల్లిలో 15 సెంటీమీటర్ల వర్షం కురవడంతో ఆ నీరు కిందికి వచ్చిందని, జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ తెల్లవారుజామున 3 నుంచి 3:30 గంటల మధ్య నగర శివారు ప్రాంతాలకు చేరుకోగా, స్థానికులు ఫోన్ చేయడంతో వెంటనే అప్రమత్తమై వరద నీటిలో చిక్కుకున్న 110 కుటుంబాలను రెవెన్యూ అధికారులు, పోలీసులు కాపాడడం జరిగిందన్నారు. మరొక కుటుంబం మిద్దెపైకి చేరుకోవడంతో వారిని అనంతపురం ఫైర్ స్టేషన్ నుంచి ల్యాడర్ తెప్పించి కాపాడే ప్రక్రియ ఉదయం 7 గంటలకు సంపూర్ణమైందన్నారు. మరి కొన్ని కాలనీలో వరద సహాయక చర్యలు చేపట్టామన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 5 మరియు ఎస్డిఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ నిబంధనల ప్రకారం 48 గంటలు వరద నీటిలో చిక్కుకొని ఉన్న వారికి నష్టపరిహారం అందివ్వాల్సి ఉండగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యావసర సరకులను బుధవారంతో మొదలుపెట్టి గురువారం నాటికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. భారీ వర్షాలు, వరదలకు సంబంధించి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, విపత్తు నిర్వహణ శాఖ డైరెక్టర్ తో తాను మాట్లాడుతూ తాజా సమాచారాన్ని వారికి చేర వేయడంతో పాటు ఎప్పటికప్పుడు వరద సమాచారాన్ని తెలుసుకుంటూ ప్రజలను, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసామని, దాంతో ప్రాణనష్టాన్ని నివారించగలిగామన్నారు. శుక్ర, శనివారాల్లో ఇళ్ల నష్టానికి సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి అంచనాలను రూపొందించి తమకు తెలియజేస్తారని, ఈనెల 26వ తేదీన నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. నడిమి వంక, మరువ వంక పైభాగాన ఉపాధి హామీ కింద నీటి సంరక్షణ పనులు (వాటర్ కన్జర్వేషన్ స్ట్రక్చర్స్) చేపట్టేందుకు ఒక సంవత్సరంలోపు చర్యలు తీసుకునేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ సమావేశంలో అనంతపురం ఆర్డీఓ వసంతబాబు, డిపిఎం ఆనంద్, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి, పాల్గొన్నారు.

## వరద బాధితులకు ప్రైవేటు పాఠశాలల చేయూత

### -రూ.5 లక్షల విరాళం సీఎంకు అందజేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వరదల కారణంగా అతలాకుతలమైన విజయవాడ వరద బాధితులను ఆదుకోవాలని ఉద్దేశంతో హిందూపురం జోన్ ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు రూ.5 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు అమరావతిలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు సంబంధిత చెక్కును గురువారం అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు హిందూపురం జోన్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులుపాంచజన్య శ్రీనివాసులు, వేణుగోపాల్, రియాజ్ , నందకుమార్, ప్రసాద్, మూర్తి, కరియన్న, గోవిందరాజులు, అకిబ్పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు



ప్రజాభూమి పోరుమామిళ్ల:

కలసపాడు మండలంలోని ఆటో డ్రైవర్లతో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవిలు గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది. అన్ని రకాల రికార్డులు కలిగి ఉండాలని, యూనిఫామ్ ధరించాలని, పరిమితిని మించి అధిక సంఖ్య లోప్రయాణికులను ఎక్కించుకోరాదని, మద్యం తాగి వాహనం నడపరాదనీ, మైనర్లకు ఆటో లు ఇవ్వరాదని, ఆటోల్లో వచ్చే మహిళా ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.

ప్రజాభూమి


# ఆధ్యాత్మిక కు ఒంటిమిట్ట నిలయంగా మారుతుంది

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఆధ్యాత్మిక కు ఒంటిమిట్ట మండలం రాబోయే కాలంలో నిలయంగా మారుతుందని అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట అరుంధతి కాలనీలో నిర్వహిస్తున్న, మాతమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ వారు ఘనంగా స్వాగతం పలికి, ఆలయ ప్రదక్షిణ కావించి, గ్రామోత్సవానికి సిద్ధంగా ఉన్న మాతమ్మ రాతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్ ని, విగ్రహ ప్రతిష్ట కార్య నిర్వాహకులు చెంచు గార్ల పుల్లయ్య, శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈయన వెంట బిజెపి మండల అధ్యక్షుడు బాలరాజు శివరాజు, కార్యదర్శి పేరూరు కొండయ్య, టిడిపి మండల కార్యదర్శి బొబ్బిలి రాయుడు, టిడిపి నాయకులు దున్నోతల రఘురాం రెడ్డి, పాటూరి గంగిరెడ్డి పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించండి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పాత మార్కెట్ గల ఆంజనేయ స్వామి గుడి దగ్గర డ్రైనేజీ అస్తవ్యస్తం గా ఉండి డ్రైనేజీ మురుగు నీరు అంతా ఆలయం లేక ప్రవేశించి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని వెంటనే ఈ సమస్యకు శాశ్వతంగా పరిష్క రించాలని కోరుతూ టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి,రాష్ట్రీయ శివాజీ సేన కడప జిల్లా అధ్యక్షుడు కొప్పల శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రాముడు కి వినతి పత్రం అందజేశారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీ అస్తవ్యస్తం వల్ల మురుగు నీరు అంతా ఆలయంలో కి ప్రవేశించి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని పనులను ప్రారంభించడానికి పులివెందుల మున్సిపాలిటీ నిధులు రావడం లేట్ అయితే తన సొంత నిధిని కేటాయిస్తానని వెంటనే డ్రైనేజ్ సమస్యకు శాశ్వతంగా పరిష్కరించాలని పులివెం దుల మున్సిపల్ కమిషనర్ రాముడు కి చెప్పారు దీనికి సానుకూలంగా స్పందించిన కమిషనర్ రెండు రోజుల్లో పనులు మొదలుపెట్టి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హిందూ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడల్లో సత్తా చాటిన చింతరాజుపల్లి విద్యార్థులు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం కడపలో జరిగిన జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీల్లో ఒంటిమిట్ట మండలం చింతరాజు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభాపాటవాలు కనపరిచి 5 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది అండర్ 17 క్యాటగిరీలో బాలుర విభాగంలో ఎం.విజయ్ అలాగే బాలికల విభాగంలో బి,రమ్య , టి.సుచిత్ర ఎంపిక కావడం జరిగింది. వీరు నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనవలసి ఉంటుంది. అలాగే అండర్ 14 క్యాటగిరిలో రోహిణి మరియు అభిలాష్ ఎంపీక కావడం జరిగింది వీరు వైజాగ్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనవలసి ఉంటుంది. అలాగే ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కడపలోని జిల్లా స్టేడియం బాస్కెట్బాల్, జరిగిన ఎంపికల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతరాజుపల్లి క్రీడాకారులు అండర్ 17 క్యాటగిరి లో జి . ఓబయ్య అలాగే బాలికల కేటగిరిలో బి .లావణ్య ఎంపిక కావటం జరిగింది,అండర్ 14 బాలుర విభాగంలో గౌతమ్ ఎంపిక కావడం జరిగింది. వీరు మదనపల్లి లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనవలసి ఉంటుందని ఫిజికల్ డైరెక్టర్ పి. వెంకటసుబ్బయ్య తెలియజేయడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు పి. గంగరాజు గారు అలాగే విద్యా కమిటీ చైర్మన్ నరసింహులు గారు అలాగే ఇతర ఉపాధ్యాయ బృందం ఎంపికైన క్రీడాకారులను అభినందించడం జరిగింది.

# పబ్బతి రాధాకృష్ణమూర్తి జ్ఞాపకార్థం భవన నిర్మాణంకు 20 వేలు విరాళం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మించ తలపెట్టిన నూతన భవన నిర్మాణం కొరకు ఈ మధ్య నే మర ణించి నేత్రదానం చేసిన పబ్బతి రాధాకృష్ణ మూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు దక్షిణామూర్తి 20 వేల రూపాయలు విరాళం గురువారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కు అంద జేశారు. ఈ సందర్భంగా దక్షిణా మూర్తి మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్వహిస్తున్న నేత్ర సేకరణ, విద్యార్థులకు ఉచిత శిక్షణ, యువత, మహిళల కి నైపుణ్య శిక్షణ లాంటి సేవా కార్యక్రమాలకు నా వంతు సామాజిక బాధ్యత గా ఈ మొత్తాన్ని అంద జేస్తున్నాను అని, భవిష్యత్ లో మరింత సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ సందర్బంగా రాజు మాట్లాడుతూ పుట్టినరోజు, జ్ఞాపకార్థాలు, వేడుకలు సందర్భంగా కూడా నూతన భవన నిర్మాణం కొరకు విరాళాలు అందజేయవచ్చు అని విరాళాలు అందజేయదలచుకున్న వారు 9966509364 కి సంప్రదించవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో పరందామ రెడ్డి,నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కమిటీ సభ్యులు కలిసికట్టుగా ఉంటే డ్వాక్రా ద్వారా రుణాలు

## - జిల్లా జడ్జి బాబా ఫక్రుద్దీన్

ప్రజాభూమి పులివెందుల టౌన్




పులివెందుల పట్టణంలోని సి డి ఎస్, పి యు, ఎన్జీవో ఆధ్వర్యంలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి బాబా ఫక్రుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ వర్కర్లు పడుతున్న ఇబ్బందులు గురించి అలాగే వారి చేస్తున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు విన్న తర్వాత ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ సభ్యులకు అందరూ గ్రూపుగా ఉంటే డ్వాక్రా ద్వారా వారికి రుణాలు కూడా ఇప్పిస్తామని అయినా వారికి హామీ ఇచ్చారు. కలిసికట్టుగా ఉంటే ఎంతటి పనినైనా సులభంగా నెరవేర్చుకోవచ్చన్నారు. అనంతరం టీ ఐ ద్వారా కమ్యూనిటీ వర్కర్లకు చేస్తున్న సర్వీసుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏసురత్నం, ప్రాజెక్టు మేనేజర్ వలి, డాక్టర్ శాంత కుమార్, ఐ సి టి సికౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, బాదల్ వలి, సి డి యస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వమును నిలదీసిన కడప కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకా న్ని అందరికీ అమలు చేయాలి**
**అన్న దాత సుఖీ భవ హామీ అన్న దాత దుఃఖీ భవ అయింది**
**నిరుద్యోగ భృతి ఎప్పుడు?**
**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఏపీ సీసీ ముఖ్య అధికార ప్రతినిధి,**
**విజయ జ్యోతి కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షురాలు**

ప్రజా భూమి, కడప సిటీ :




గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి నవిలేకరులసమావేశంలోజిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్ర ప్రభుత్వం ఇటీవల క్యాబినెట్లో మహిళలకు ఉచిత గ్యాస్ సిలి %శీ%డర్ పథకం దీపావళి నుంచి అమలు చేస్తామని చెప్పడం సంతోషకరం.అదేవిధంగా మ హిళలకు ఉచిత బస్సు పథకం కూడా త్వరగా ప్రారంభించాల నిఈ సందర్భంగా ఆమె ప్రభు త్వానికి సూచించారు. ప్రజల కు మంచి చేస్తే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రభుత్వాలకు ప్రో త్సహంగా ఉంటుందని అన్నా రు.పిసిసి ముఖ్య అధికార ప్రతి నిధి తులసి రెడ్డి మాట్లాడుతూ వచ్చే దీపావళి పండుగ నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకా న్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్ష ణీయం.ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని టిడిపి కూటమి తన మ్యానిఫెస్టోలో చెప్పింది. కానీ ప్రస్తుతం దీపం పథకం,ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథ కం లబ్ధిదారులకు,తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికే అని షర తులు పెట్టడం సమంజసం కా దు.మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితం గా3 గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలి.మహిళలకు ఉచిత బస్సు ప్ర యాణం కల్పిస్తామని టిడిపి కూటమి ఎన్నికల హామీ ఇచ్చింది.టిడిపి కూటమి అధికారం లోకి వచ్చి నాలుగు నెలల 12 రోజులైంది. ఇంతవరకు అమలు కాలేదు. ఎప్పటినుండి అమలు చేస్తారో కూడా చెప్పలే దు.వెంటనే ఉచిత బస్సు ప్ర యాణం హామీని అమలు చె యాలి. ఏ పి పి ఎస్ సి చైర్మన్‌పోస్టును భర్తీ చేయడం హర్ష ణీయం.ఇకనైనా నోటిఫికేషన్లు, షెడ్యూలు విడుదల చేసి నిరు ద్యోగ యువత జీవితాలలోవే లుగు నింపాలి,మ్యా నిఫెస్టోలో చెప్పిన విధంగా ని రుద్యోగ భృతి హామీని వెంటనే అమలు చేయాలి,తల్లికి వందనం పథ కం క్రింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి పదిహేను వేలు ఇస్తామని టిడిపి కూట మి ఎన్నికల హామీ ఇచ్చింది.అధికారంలోకి వచ్చి నాలుగు నెలల పనిండు రోజులైంది, విద్యా సంవత్సరం సగం పూర్తి అయింది. ఇంతవరకు అమలు కాలేదు.ఈ విద్యా సంవత్సరంలో అమలు అవుతుందా లేదా అన్న అనుమానం ప్రజలకు క లుగుతోంది,దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.ప్రభుత్వ వా లకం చూస్తుంటే తల్లికి వంద నం నిల్-తండ్రికి ఇంధనం ఫుల్ అన్నట్లుంది. అన్న దాత సుఖీ భవ పథకం క్రింద ప్రతి రైతుకు ఏటా ఇరవైవేలు ఇస్తామని హా మీ ఇచ్చింది కానీఖరీఫ్ సీజన్ ముగిసింది.ఇరవై పైసలు కూ డా ఇవ్వలేదు.అన్న దాత సుఖీ భవ పథకం అన్నదాత దుఃఖీ భవ పథకంగా తయారయింది.ఏరు దాటినంతవరకు ఓడ మ ల్లన్న దాటినాక బోడి మల్లన్న అనే ధోరణి మాని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ 6 హామీలను వెంటనే అమలు చేయాలని తులసి రెడ్డి,విజయ జ్యోతి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కుళ్లాయప్ప, కదిరి ప్రసాద్ గౌడ్, అబ్దుల్ సత్తార్, సిరాజుద్దీన్,సయ్యద్ సలావు ద్దీన్,మొయినుద్దీన్, సుబ్బా రెడ్డి, బుల్లెట్ బాబు, సయ్యద్ గౌస్పీర్, శ్యామలమ్మ, తదితరు లు పాల్గొన్నారు.

# కడప పట్టణములో విచ్చలవి డిగా మాదక ద్రవ్య అమ్మకాలు అరికట్టాలి

## కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి

ప్రజా భూమి,కడప సిటీ :





కడప నగరంలో విచ్చలవిడిగా సాగుతున్న మత్తు పదార్థాల అమ్మకాలపై పోలిట్ బ్యూరో సభ్యుడు జిల్లా అధ్యక్షుడు శ్రీని వాస రెడ్డి, కడప ఎం ఎల్ ఏ ఆర్ మాధవి, బాధిత కుటుంబ సభ్యులు కలిసి ఈరోజు ఎస్పీకి విచ్చలవిడి మాదకద్రవ్యాల అ మ్మకముపై మెమోరండం ఇవ్వ డం జరిగింది. ఈ సందర్భంగా మాధవి రెడ్డి మాట్లాడుతూ మత్తుకు అలవాటు పడిన యువ కుల కుటుంబ సభ్యులే ముందుకు వచ్చి మా పిల్లలు ఈ మ త్తు మహమ్మారి నుంచి బయ టపడేలా చర్యలు తీసుకోండి, పోలీసులు కఠినంగా వ్యవహరించండి అని విజ్ఞప్తి చేయడం పరిస్థితి ఎంత చేయి దాటిపో యిందో అర్థమవుతుంది. గతప్రభుత్వ హయాంలో యువత ను మత్తుకు బానిసలు చేశారు. కడప నగరం పోలీసులు గంజాయి, మాదకద్రవ్యాలను అదు పులోకి తీసుకురావడంతో వా టికి అలవాటు పడిన బానిస లు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇవ్వకూడని కొన్ని మందులను వివిధ రసాయనాలతో కలిపి తీసుకొని వాటికి బానిసలు అ వుతున్నారు. పోలీసు వ్యవస్థ ఔషధ నియంత్రణ అధికారులు గట్టి నిఘా ఏర్పరచి,ప్రిస్క్రిప్షన్ లేకుండాఅమ్మకూడనిమందులను అమ్ముతున్న కెమిస్టు, డ్రగ్గిస్టులపై తగు చర్యలు తీసుకో వాల్సిందిగా ఆదేశించడంఅయినది.

# అక్రమ కొళాయి కనెక్షన్లను రెగ్యులర్ చేయించాలి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ కొళాయి కనెక్షన్లను రెగ్యులర్ చేయించాలని మున్సి పల్ కమిషనర్ రాముడు అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాముడు ఆస్తి పన్ను,నీటి పన్ను, హౌసింగ్ విషయాలకు సంబంధించి సచివాలయం అడ్మిన్, అమెనిటి సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ మున్సిపాలిటీ పరిధిలోని అనధికార కొళాయి కనెక్షన్లను రెగ్యులర్ చేయించాలని అన్నారు.ఆస్తి పన్ను వంద శాతం వసూలుకు ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్షం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ. చిదానం ద రెడ్డి రెవెన్యూ అధికారి ముని కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలకు వాటర్ కూలర్ వితరణ

ప్రజాభూమి పోరుమామిళ్ల:




ప్రభుత్వ పాఠశాలలకు తమ వంతు సహకారం అందించాలనే సదుద్దేశ్యంతో రిటైర్డ్ ఉపాధ్యాయులు చెముడూరి నాగేంద్రరావు, నూతలపాటి హరిప్రియ దంపతులు వాటర్ కూలర్ అందించడం అభినందనీ యమని ఎస్టీయు రాష్ట్రఅదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎస్.కమాల్ పేర్కొన్నారు.మండలంలోని ఎగువరామాపురం నందలి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయుల కోరిక మేరకు గురువారం నాగేశ్వరరావు దంపతులు పాఠశాలకు వాటర్ కూలర్ యంత్రాన్ని విరాళంగా అందించారు. ఈ సంధర్భంగా రమణారెడ్డి, కమాల్ లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించడం సంతోషదాయకమన్నారు.ఇలాంటి వారిని మిగిలిన వారు కూడా ఆదర్శంగా తీసుకుని పాఠశాలల అభివృద్ధికి చేయూత అందించాలన్నారు. దాతలు నాగేంద్రరావు, హరిప్రియలు మాట్లాడుతూ చాలాకాలం పాటు తాము పనిచేసిన స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలకు తమవంతు సహకారం అందించాలన్న సదుద్దేశ్యంతో వాటర్ కూలర్ ను అందించామన్నారు.రాబోవు కాలంలో మండలంలోని ప్రభుత్వపాఠశాలల అభివృద్ధికి తమవంతు మరింత సహకారం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అదనపుప్రధానకార్యదర్శి ఎస్.వి. సత్యనారాయణ,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, బ్రహ్మారెడ్డి, సత్యనారాయణ, శ్రీలత,మాధవి ,రమణ, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపు రం గ్రామానికి చెందిన రైతు బింగి వెంకట నారాయ ణ( 59) అనే రైతుకు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. గ్రామస్తుల కథనం మేరకు వెంకటాపురం గ్రామానికి చెందిన వెంకట నారాయణ తనకున్న రెండు ఎకరాల పొలంలో అరటిపంట సాగు చేస్తుండేవాడు. అయితే గురువా రం అరటి చెట్లకు డ్రిప్ ముందు ఎక్కించేందుకు తోటకు వెళ్లి మోటర్ వేసేందుకు స్టార్టర్ బటన్ నొక్కగానే విద్యుత్ షాక్ తగలడంతో నారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తుల తో కలిసి నారాయణ మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. నారాయణ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు .

# వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి

## - పంచాయతీ సెక్రెటరీ సుధాకర్



ప్రజా భూమి ఒంటిమిట్ట:

వర్షాభావ పరిస్థితుల వల్ల గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం పేరుకుపోయిందని వ్యాధులు ప్రబలకుండా పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ కార్మికుల చేత శుభ్రం చేయించడం జరిగింది ఒంటిమిట్ట, పెద్దకొత్తపల్లి, చెంచువారిపల్లి గ్రామాలలో సర్పంచ్ కత్తి నరసింహులు పంచాయతీ సెక్రెటరీ సుధాకర్ పర్యటించి రోడ్డుకు ఇరువైపులా బ్లీచింగ్ పౌడర్ చెల్లించడం జరిగింది ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ పరిసర ప్రాంతాల వారు ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం వేయకూడదని నివాస స్థలంలోని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రోడ్డు పక్కన చెట్లను తొలగించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:

రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రోడ్డు మలుపులలో ఇరుపక్కల ఉన్న కంప చెట్లను గురువారం తొలగించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలసపాడు మండలంలోని సింగరాయపల్లె వద్ద బుధవారం తుఫాన్, మోటార్ సైకిల్ ను ఢీ కొట్టిన యాక్సిడెంట్స్ స్పాట్ ను పరిశీలించి కలసపాడు నుండి గంగయ్యపల్లి వరకు రోడ్డును పరిశీలించి రోడ్డుకు ఇరువైపులా గల చెట్లను జెసిపి పెట్టి తొలగించడం జరిగిందన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావత క్కాకుండా ముందు జాగ్రత్త చర్యగా పనులు చేపట్టామన్నారు.



# ప్రజారోగ్య పరిరక్షణలో వివక్ష ఉండదు

- కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడమే మా లక్ష్యం
- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజారోగ్యం పరిరక్షణ విషయంలో చంద్రబాబు ఉదారంగా ఉన్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గురువారం అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని మరో ఏడుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.11.70 లక్షలు చెక్కులను ఎమ్మెల్యే తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అన్ని విషయాల్లో సానుకూలంగా స్పందిస్తున్నారని, 4 నెలల్లో అర్బన్ నియోజకవర్గంలో 35 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తున్నాం. త్వరలోనే నగరాభివృద్ధి ఎలా ఉంటుందో మీరు చూస్తారని ఎమ్మెల్యే అన్నారు.

# గలిబి పల్లిలో ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని గలిబి పల్లి గ్రామంలో నంద మూరి బాలకృష్ణ తన తండ్రి ఎన్టీఆర్ పేరు మీదుగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ ఆరోగ్య రథం వైద్య సేవలను గురువారం నిర్వహించారు. హిందూ పురం అసెంబ్లీ నియోజకవర్గంలో మారుమూల గ్రామాల్లో కూడా అత్యున్నత వైద్య సేవలను అందించేందుకు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఎన్టీఆర్ఆరోగ్య రథాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారన్నారు. ఆరోగ్య రథం ప్రారంభించిన నాటి నుండి నియోజకవర్గంలో మారుమూల గ్రామాల్లో కూడా ప్రజలకు అత్యున్నత వైద్య సేవలను అందించడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం మండల పరిధిలోని గలిబి పల్లి గ్రామంలో ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు నిర్వహించారు. గ్రామంలో ప్రజలు అధిక సంఖ్యలో ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. అవసరమైన వారికి రక్త పరీక్షల తో పాటు పలు రకాల పరీక్షలను నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఈడిగ శివశంకర్, రాజన్న, దావూద్ భాష లతోపాటు అధిక సంఖ్యలో రోగులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు పాంచజన్య విరాళం రూ.2 లక్షలు

## -సీఎంకు అందజేసిన అధ్యక్షులు శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విజయవాడ వరద బాధితులను ఆదుకోవడం లో భాగంగా తమ వంతు సహాయంగా రూ.2 లక్షల విరాళంగా అందజేసినట్లు పాంచజన్య పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు శ్రీనివాసులుతోపాటు పాఠశాల కరస్పాండెంట్ నందకుమార్ లు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ, వరద బాధితులను ఆదుకోవడానికి తన వంతు సహాయంగా పాంచజన్య పాఠశాల యాజమాన్యం ఈ విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు. మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర ప్రాంతాలలో ఎక్కడ ప్రకృతి బీభత్సం సంభవించినూ పాఠశాల తరఫున సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు.గతంలో కర్నూలు జిల్లా వరదలు, హుదూద్ తుఫాన్ సంభవించినప్పుడు కూడా ఆర్థిక సహాయం చేశామని వివరించారు. అనంతరం పాఠశాల యాజమాన్యాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అభినందించి ఇదే విధంగానే సామాజిక సేవా కార్యక్రమాలను చేయాలని సూచించినట్లు పాంచజన్య శ్రీనివాసులు వివరించారు.

# 254 కర్ణాటక మద్యం ప్యాకెట్ల స్వాధీనం -ఆరుగురు అరెస్ట్

ప్రజాభూమి, హిందూపురంటౌన్



హిందూపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక దాడులు నిర్వహించి ఆరుగురిని అరెస్టు చేయడంతో పాటు వారి నుండి 254 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించి పరిగి మండలం మోదాకు చెందిన మంజునాథ్, హిందూపురం రూరల్ మండలం సంతేబిదనూరుకు చెందిన రవీంద్ర, హిందూపురం పట్టణంలోని మేళాపురం కు చెందిన గొల్ల గోవిందప్ప, పరిగి మండలం బీచుగాని పల్లి కి చెందిన వెట్టి తిమ్మప్ప, ఊటుకూరుకు చెందిన లక్కన్నగారి లింగప్ప, శ్రీరంగ రాజులపల్లికి చెందిన వెంకట రెడ్డి లను అరెస్టు చేసి మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, రమణ, సతీష్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు ఆంజనేయులు, సురేష్,సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగధామ, ఉస్మాన్, విశాలాక్షి పాల్గొన్నారు.

# వైకాపా మండల కన్వీనర్ ప్రెస్ క్లబ్ నిర్మాణానికి రూ.50 వేలు వితరణ.

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో పాత్రికేయులు నిర్మిస్తున్న లేపాక్షి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నారాయణ స్వామి 50,016 రూపాయలను అందజేశారు. ఇటీవల పాత్రికేయులు లేపాక్షి లో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన పనులను చేపట్టారు. ఇప్పటికే ప్రెస్ క్లబ్ నిర్మాణ స్థలాన్ని గత రెండు రోజులుగా శుభ్రం చేయడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహకారాన్ని అందజేస్తున్నారు. అందులో భాగంగా చోళ సముద్రం గ్రామానికి చెందిన మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నారాయణస్వామి, ఎంపీపీ వెంకటరత్నమ్మలు ప్రెస్ క్లబ్ నిర్మాణానికి గురువారం లేపాక్షి మండల పాత్రికేయులకు 50,016 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ నారాయణస్వామి మాట్లాడుతూ, లేపాక్షి లో ఏర్పాటు చేస్తున్న ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తన వంతు మరింత ఆర్థిక సహకారం అందజేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాల్లో అవినీతికి పాల్పడిన వారిని వదిలేది లేదు

- రాక్రీట్ సంస్థతో పాటు మిగిలిన సంస్థలపై విచారణ జరుగుతోంది
- వారికి శాశ్వత పరిష్కారం చూపించలేమా..?
- హౌసింగ్ అధికారులతో సమావేశంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- కొడిమి జర్నలిస్ట్ కాలనీలో నెలకొన్న స్థలాల వివాదంపైనా ఎమ్మెల్యే ఆరా

ప్రజాభూమి, అనంతపురము





పేదల ఇళ్ల నిర్మాణాల పేరుతో గత ఐదేళ్లలో అవినీతికి పాల్పడిన వారిని వదిలేది లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్రం రాప్తాడులోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ అధికారులు, తదితరులతో ఎంఎల్ఏ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గృహ నిర్మాణ స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్ ఎంత వరకు జరిగింది? ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-బి.ఎల్.సి. హౌసింగ్ కార్యక్రమం గురించి ఆరా తీశారు. ఎన్టీఆర్ హౌసింగ్ కింద 2016 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్ లో సర్వే చేయటం, 2021 నుంచి 2024 వరకు మంజూరై పూర్తయినవి, ఇంకా పనులు జరుగుతున్నవి, మొదలు కానివి, వంటి వాటికి సంబంధించిన వివరాలు అడిగారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో జరిగిన దోపిడీ గురించి ప్రధానంగా ప్రస్తావించారు. ఆలమూరు, రాచానపల్లి కాలనీల్లో రాక్రీట్ సంస్థ ఇళ్లు నిర్మించేలా అనుమతులు ఇచ్చారని.. కానీ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి చెందిన ఆ సంస్థ అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడిందని ఎమ్మెల్యే సునీత అన్నారు.. దీనిపై విజిలెన్స్ విచారణ జరుగుతోందన్నారు. అనంతపురం శివారు కాలనీలలో ఇళు లేని పేదలకు కాకుండా కార్లలో వచ్చే వారికి, వైకాపా నాయకులు, కార్యకర్తలకు, బినామీలకు ఇళ్లు ఇచ్చారని ఎమ్మెల్యే సునీత పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో, కాలనీలో, ఇళ్లు పొందిన లబ్దిదారులలో చాలామంది వాటిని అమ్ముకున్నారని, మొత్తం అన్ని అంశాల మీద సమగ్రంగా విచారణ చేయాలని అధికారులకు ఆదేశించారు. మరోవైపు పండమేరు వంక, నడిమివంక ప్రాంతాల్లో పట్టాలు లేకుండా ఇళ్లు నిర్మించుకున్న వారి పరిస్థితి ఏంటి...? వారికి సహాయం చేయడానికి ఇతర మార్గాలు ఉన్నాయా? పండమేరు వంక సరిహద్దులు గుర్తించే అవకాశం ఉందా? లే అవుట్లో లబ్దిదారులకు ఎంత స్థలం కేటాయించారు? వంటి అంశాలపైనా అధికారులతో చర్చించారు. భారీ వర్షాలు వచ్చిన ప్రతిసారీ.. వీరు నష్టపోతున్నారని, వీరికి కచ్చితంగా శాశ్వత పరిష్కారం చూపే విధంగా హౌసింగ్, రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే ఆదేశించారు.. అసలు ఇలాంటి చోట ఎవరు పట్టాలిచ్చారు? ఇక్కడ స్థలాలు విక్రయాలు చేసింది ఎవరు? అన్న అంశాలపై కూడా విచారణ చేయాలన్నారు. ఇందులో ఎవరు ఉన్నా ఉపేక్షించకుండా చర్యలు తీసుకునే విధంగా.. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు..కొడిమి జర్నలిస్ట్ కాలనీలో వివాదంపై విచారణ జరపండి

ఈ సమావేశం సందర్భంగా అనంతపురం రూరల్ పరిధిలోని కొడిమి జర్నలిస్ట్ కాలనీకి సంబంధించిన అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఇక్కడ ఎంతమందికి పట్టాలిచ్చారు? ఎంతమంది నివాసంలో ఉన్నారు? ఇళ్లు నిర్మించుకుంటున్న వారు ఎవరు? ఇందులో జర్నలిస్టులు ఎంతమంది? వంటి సమగ్రమైన వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారుల ప్రమేయం కూడా లేకుండా ఇళ్ల పట్టాలు ఇస్తామని ఇతరులు ప్రకటించడం ఏంటని, అలాగే అనధికారికంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతుండడం ఏంటని ప్రశ్నించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలతో పాటు ఇళ్ల నిర్మాణాలు జరిగే అవకాశాలను చూడాలని సంబంధిత అధికారులను ఎంఎల్ఏ ఆదేశించారు.

# అర్ధాంతరంగా ముగిసిన చర్చలు

- మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల సమస్యల పరిష్కారంలో కొలిక్కిరాని ఏకాభిప్రాయం
- సీఐటీయూ అనుబంధ మున్సిపల్ యూనియన్ నాయకులతో మేయర్, డూప్యూటీ మేయర్లు, కమిషనర్ తో చర్చలు విఫలం

ప్రజాభూమి, అనంతపురము



స్థానిక నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ అనుబంధ మున్సిపల్ యూనియన్ నాయకులతో మేయర్, డూప్యూటీ మేయర్లు, కమిషనర్ తో జరిపిన చర్చలు సఫలం కాలేదు. పాలకవర్గం, అధికారులతో యూనియన్ నాయకులకు ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు అర్ధాంతరంగా ముగిశాయి. నగర పాలక సంస్థలో రెగ్యులర్, అవుట్సోర్సింగ్, ఇంజనీరింగ్, ఎన్ఎంఆర్, కోవిడ్, మలేరియా, గార్బేజ్, క్లాప్, అదనపు కార్మికులు పనిచేస్తున్నారు. వారు ఎదుర్కొంటున్న అనేక స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని నగరపాలక సంస్థ పాలకవర్గం, అధికారులు, సిఐటియు ఒకటవ, రెండవ నగర ప్రధాన కార్యదర్శులు వెంకటనారాయణ, ముర్తుజా, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎటిఎం. నాగరాజు, కే.నాగభూషణ, జిల్లా కోశాధికారి బత్తల ఆదినారాయణ, నగర అధ్యక్ష కార్యదర్శులు బండారు ఎర్రి స్వామి, సాకే తిరుమలేష్, రెగ్యులర్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం. నల్లప్ప, ఎల్.ముత్తురాజు, కమిటీ సభ్యులు ఆనంద్, కుమార్ లతో కార్మికుల ఎదుర్కొంటున్న అనేక సమస్యలపైన చర్చలు సాగాయి. వీటిలో ముఖ్యంగా రెగ్యులర్ కార్మికులకు యూనిఫామ్, పనిముట్లు, రక్షణ పరికరాలు సమకూర్చాలని, బకాయి సరెండర్ లీవ్ అమౌంట్ వెంటనే ఇప్పించాలని, ఇంజనీరింగ్ కార్మికులకు 2011లో 9 నెలలు బకాయి ఉన్న ఈపీఎఫ్ అమౌంట్ ను వెంటనే ఖాతాలో జమ చేయాలని, వాటర్ వర్క్ లో పనిచేస్తున్న కార్మికులకు టిఏడిఏలను వెంటనే అమలు చేయాలని, ఔట్సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు 2021 నుండి 2024 వరకు సాంకేతిక లోపాల కారణంగా కొంతమంది కార్మికులకు వేతనము, హెల్త్ అలవెన్స్ పూర్తిస్థాయిలో పడకుండా అరకొరగానే పడ్డాయని, వాటిని సవరించి వెంటనే కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే, మరణించిన కార్మికుల స్థానంలో బాధిత కుటుంబ సభ్యులకు సంవత్సరాలు గడుస్తున్న ఉపాధి కల్పించలేదని, డెత్ బెనిఫిట్స్, ఎక్స్ గ్రేషియా ఇప్పటివరకు ఇవ్వని పరిస్థితి ఉందని, అదేవిధంగా ఈపీఎఫ్, ఈఎస్ఐకు సంబంధించిన కన్సల్టెంట్ ను ఏర్పాటు చేయాలని, పనిముట్లు రక్షణ పరికరాలు మెనూ పద్ధతిలో సకాలంలో అందజేయాలని, పుష్ కార్ట్ లు, వీల్ బ్యారేర్స్, వాహనాల మరమ్మత్తులు చేయించాలని డిమాండ్లు పాలకవర్గం, అధికారుల ముందు ఉంచారు. పెరిగిన నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, ఎన్ ఎమ్ ఆర్. కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించి పని భద్రత కల్పించాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు కనీస వేతనం అమలు చేయాలని, వాటితోపాటు 16 రోజుల సమ్మె కాలంలో ఇచ్చిన హామీ ప్రకారం కోవిడ్, మలేరియా, గార్బేజ్ కార్మికులకు ఒకే కాంట్రాక్టర్ ను నియమించి రూ.12 వేల నుండి రూ.15 వేల వరకు వేతనం అమలు పరిచి వీరి వేతనం నుంచి ఈపీఎఫ్, ఈఎస్ఐ కటింగ్ చేస్తూ పని భద్రత కల్పించాలని యూనియన్ నాయకుడు చర్చల్లో ప్రస్తావించారు. పాలకవర్గం, అధికారులు ఈ సమస్యలను వినీవిన్నట్టుగా వ్యవహరించడం, పాలకవర్గం, అధికారులు ఇచ్చిన హామీల్లో స్పష్టత లేకపోవడంతో కార్మిక సంఘాల నాయకులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం కాకపోవడంతో చర్చలు అర్ధాంతరంగా ముగిశాయి.

# మబ్బులతో పంటకు తెగుళ్ల బెడద

- నల్లగా మారి..రాలిపోతున్న పత్తి కాయలు-పెట్టుబడి కూడా రాదని అన్నదాతల ఆవేదన

ప్రజాభూమి,మడకశిర





రోజూ కురుస్తున్న వర్షాలు, మబ్బులు పట్టి ఉన్న ఆకాశం పత్తి రైతును తీవ్రంగా నష్టపరిచాయి. రొళ్ల మండలంలో ఈ ఏడాది ఖరీఫ్లో సుమారు 500 ఎకరాల్లో రైతులు పంట సాగు చేశారు.ఒక ఎకరా సాగుకు ఇప్పటికి రూ.50వేల వరకు ఖర్చుచేశారు. ఆ ప్రకారం సుమారు రూ. కోట్లు మేర రైతులు పెట్టుబడి పెట్టారు.తలమాడు తెగులుతో పంట దెబ్బతింది.మరో 100 వేల ఎకరాల్లో నకిలీ విత్తనాలు సాగు చేసి రైతులు నష్టపోయారు.మిగిలిన పంట అయినా చేతికి వస్తుందిలే అని ఆశించిన రైతులను రోజూ కురుస్తున్న కొద్దిపాటి వర్షాలు తీవ్రంగా నష్టపరిచాయి.ఇటీవల పడ్డ వర్షాలకు పత్తి మొక్కపైనే కాయలు నల్లగా మారడం, ఎండలు సరిగా లేకపోవడంతో పత్తి కాయలు పూర్తిగా పగలకపోవడం,పగిలిన కొద్ది పత్తికాయలు బూజుపట్టడం, పత్తికాయలు రాలిపోవడం వంటి వాటితో మండలంలో పత్తిపంట పూర్తిగా దెబ్బతింది. ఎకరాకు ఒకటి, రెండు క్వింటాళ్ల దిగుబడి కూడా కష్టమే అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్లో పత్తి పంట పూర్తిగా దెబ్బతిదన్నరు.రబీకి సంబంధించిన పప్పుశనగ, జొన్న, పెసర, అలసంద వంటి పంటలు అయినా సాగు చేసుకుంటే కనీసం జీవనానికైనా జరిగేదని దిగుబడి లేని పత్తిని తొలగిస్తున్నట్లు రైతులు తెలిపారు. పత్తిరైతుల పరిస్థితి ఈఏడాది ఏమి బాగాలేదని, ప్రభుత్వం ఆదుకొనేలా చూడాలని మండలంలోని జి.జి హాట్టి గ్రామానికి చెందిన చిత్తయ్యా అనే యువరైతు విన్నవించారు. బూజుపట్టిన పత్తికాయలను తీసుకువచ్చి చూపించారు. మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి నేల్కొందని ఉన్నతాధికారులు పంటను పరిశీలించి నష్టం వాటిల్లిన పంటను అంచనా వేసి ప్రభుత్వం తరఫున పంట నష్టం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# పట్టణ అధ్యక్షుడు మృతి పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

ప్రజాభూమి,మడకశిర



మడకశిర టీడీపీ పట్టణ అధ్యక్షుడు మనోహర్ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. మడకశిర టిడిపి పట్టణ అధ్యక్షుడు మనోహర్ గత వారం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్సీ గుండు మాల తిప్పేస్వామి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీ బీకే పార్థసారథి మనోహర్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్ప, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు పాడే మోసి అంత్యక్రియలో నిర్వహించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ పట్టణ అధ్యక్షుడు మృతి పార్టీకి తీరని లోటని శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఐదు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇక టాక్స్ చెల్లింపునకు “వాహన్”

## వాహనదారుల కోసం అమలులోకి నూతన వెబ్సైట్


ప్రజాభూమి, అనంతపురము

వాహనదారులు తమ వాహనాల టాక్స్ చెల్లింపు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన వెబ్సైట్ ను తీసుకొచ్చాయి. అనంతపురం జిల్లాలో ఉన్న అందరు వాహన యజమానులు తమ వాహనాల త్రైమాసిక పన్ను(క్వార్టర్లీ టాక్స్)ను ఇప్పటివరకు ఏపీ ఆర్టీఏ సిటిజన్.ఈ ప్రగతి.ఓఆర్జీ అనే వెబ్సైట్ ద్వారా చెల్లించారు. ఇకపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖకు సంబంధించిన అన్ని సేవలను వాహన్ అనే వెబ్సైటుకు మార్చింది. కనుక “ఇకపై వాహనదారులు తమ వాహనాలకు సంబంధించి క్వార్టర్లీ టాక్స్ లను వాహన్.పరివాహన్.జీఓవీ.ఇన్ (vahan.parivahan.gov.in)అనే వెబ్సైట్ ద్వారా మాత్రమే చెల్లించాలని అనంతపురము జిల్లా ఉపరవాణా కమిషనర్ ఎం.వీర్రాజు తెలిపారు. రవాణాశాఖకు సంబంధించి అన్ని సేవలను ఈ వెబ్సైట్ ద్వారా వాహనదారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# అక్రమ మద్యం రవాణా దారులకు కౌన్సిలింగ్

ప్రజాభూమి,హిందూపురం టౌన్

కర్ణాటక నుండి అక్రమ మద్యం రవాణా చేసే రవాణా దారులకు స్థానిక ఎక్సైజ్ అధికారులు గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు సిఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు.హిందూపురం ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల కర్ణాటక అక్రమ మద్యం అమ్మకందారులను స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు చెప్పారు. కర్ణాటక రాష్ట్ర మద్యం అమ్మినా, వ్యాపారం చేసినా వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఒకే వ్యక్తి మీద రెండు కేసులు నమోదయితే అతనిపై లిపిడి యాక్ట్ నమోదు చేయాలని ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్నారు. అక్రమ మద్యం వ్యాపారులు, అక్రమ మద్యం వ్యాపారం చేయకుండి సత్ప్రవర్తన మెలగాలని సూచించారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677